ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No : TELTEL/2008/24799

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం 08 నవంబర్ 2026 సంపుటి: 19 సంచిక: 252 పేజీలు: 12 వెల: రూ.3

పరాభవ నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , తిథి: చతుర్దశి - 11:29:27 వరకు నక్షత్రంస్వాతి - నిండా రాత్రి వరకు కరణంశకుని - 11:29:27 వరకు, చతుష్పాద - 23:58:18 వరకు వక్షంకృష్ణ యోగంఆయుష్మాన్ -

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com



పాఠకులకు, ప్రకటనకర్తలకు , శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు

నేడు దీపావళి సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు(సోమవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం.

మహాభారతానికి యునెస్కో గుర్తింపు!

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): ఇండోనేషియాలోని జకార్తాలో జరిగిన మెమరీ ఆఫ్ ది వరల్డ్ కమిటీ ఫర్ ఆసియా అండ్ పసిఫిక్ 11వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ కార్యదర్శి డాక్టర్ సచ్చిదానంద్ జోషి తెలిపారు. ఈ మూడు గ్రంథాలను యునెస్కో జాబితాలో చేర్చేందుకు అవసరమైన నామినేషన్ పత్రాల తయారీలో కీలక పాత్ర పోషించింది. ఇక్కడ మరో

మిగతా 2లో..

మేడిగడ్డ వద్ద పాతిపెడతా..!?

"కేసీఆర్ పదేళ్లలో కొడంగల్‌కు ఏమైనా ఇచ్చారా?. పదేళ్లపాటు కొడంగల్‌కు నీళ్లు, నిధులు, ప్రాజెక్టులు ఏమీ ఇవ్వలేదు. ప్రాజెక్టులకు భూములు కోల్పోతున్న వారికి ఎకరాకు రూ.20 లక్షలు ఇస్తున్నాం. ఆనాడు ఎకరాకు రూ.2 లక్షలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్‌కు మనసొప్పలేదు. కొడంగల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై తమ పత్రికల్లో విషం చిమ్ముతున్నారు. మూడేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పనిచేస్తున్నా" - రేవంత్ రెడ్డి, సీఎం



- మేడిగడ్డ తామే కట్టామని గొప్పలు చెప్తున్నారు
- అది కూలిపోతే మాత్రం బాధ్యత తీసుకోరా!?
- పాలమూరు జిల్లాలో ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదు
- పదేళ్లలో 20 లక్షల కోట్ల బడ్జెట్ చేతికి వచ్చాయి
- ఎన్ని జన్మలెత్తినా నువ్వు రేవంత్ రెడ్డివి కాలేవు
- వేషభాషలు మార్చుకుంటే ప్రజలు నమ్మరు
- కేటీఆర్‌పై ముఖ్యమంత్రి ఘాటు వ్యాఖ్యలు
- సంక్రాంతి తర్వాత అన్ని జిల్లాల్లో పర్యటిస్తా
- ఎల్‌నినో విషయంలోనూ తప్పుడు ప్రచారం
- ఎల్‌నినోతో వచ్చే 8 నెలలు వర్షాలు పడవు..
- నీటిని రాష్ట్ర ప్రజలు పొదుపుగా వాడుకోవాలి
- రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి
- కొడంగల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో పర్యటన
- రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 08(ప్రజాజ్యోతి): పదేళ్లలో పాలమూరు జిల్లాలో ఏ ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని, పదేళ్లలో రూ.20 లక్షల కోట్ల బడ్జెట్ చేతికి వచ్చినా ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ వరప్రదాయనిగా మారే ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని, ప్రాజెక్టు పేరు మార్చి, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం కట్టారని, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ హయాంలోనే కట్టారని, అప్పుడే కుప్పకూలిందని విమర్శలు చేశారు. కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో సీఎం పర్యటించారు. హకీంపేటలో అగ్రి ఎక్స్‌పో స్టాళ్లను పరిశీలించారు. రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను సీఎం ప్రారంభించారు. బహిరంగ సభలో మట్లాడుతూ గత ప్రభుత్వంపై నిప్పులు కురిపించారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటీఆర్ తన వేషభాషలు మార్చుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తనను చూసి కేటీఆర్ గడ్డం పెంచుకుంటున్నారని.. అలా చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి కాలేరని వ్యాఖ్యానించారు. ఎన్ని జన్మలెత్తినా

మిగతా 2లో..




చైనా సరిహద్దుల్లో 'గజరాజ్' గర్జన..

న్యోమా ఎయిర్‌బేస్‌పై భారీ రవాణా విమానం ల్యాండ్

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): భారత వాయుసేన శనివారం రోజు ప్రపంచ రికార్డు సృష్టించింది. విమానయాన చరిత్రలోనే ఒక అసాధారణమైన మైలురాయిని అధిగమించింది. తూర్పు లద్దాఖ్‌లోని అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఐఏఎఫ్‌కు చెందిన భారీ సైనిక రవాణా విమానం ఐఎల్- 76ఎండి

మిగతా 12లో..



దేదీప్యమానం..

30 లక్షల దీపాలతో అయోధ్యలో దీపోత్సవం గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న దీపోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): రాముడు కొలువైన అయోధ్య నగరం దీపావళి సందర్భంగా దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. దీపాల వెలుగుల్లో సరయూ నది తీరం సరికొత్త శోభను సంతరించుకుంది. దీపావళి వేడుకల్లో భాగంగా నిర్వహించిన పదో ఎడిషన్ దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం (నవంబర్ 7న) సాయంత్రం సమయంలో సరయూ నది తీరం వెంట ఉన్న 56 ఘాట్లలో 30 లక్షలకు పైగా మట్టి దీపాలను వెలిగించారు. రామ్ కీ పడీ ప్రధాన వేదికగా

మిగతా 2లో..

క్షిపణుల పరిధిపై స్వీయపరిమితిని ఎత్తివేసిన ఇరాన్

బాలిస్టిక్ క్షిపణుల పరిధిపై ఇరాన్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రరూపం దాల్చే సూచనలు కనిపిస్తున్నాయి. బాలిస్టిక్ క్షిపణుల పరిధిపై ఇప్పటివరకు పాటిస్తున్న 2,000 కిలోమీటర్ల స్వీయ పరిమితిని ఎత్తివేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. దీంతో మరింత దూరంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణుల అభివృద్ధికి ఇరాన్ ప్రయత్నించే అవకాశం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఎలాంటి ముప్పు ఎదురైనా భౌగోళిక హద్దులతో సంబంధం లేకుండా స్పందిస్తామని సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ హెచ్చరించిన కొద్ది రోజులకే ఈ ప్రకటన వెలువడటం ప్రాధాన్యం

మిగతా 2లో..

రవీంద్రనాథ్ టాగోర్‌కు ఘోర అవమానం..

చిత్రపటానికి నల్లరంగు పూసి, విగ్రహం ధ్వంసం


బంగ్లాదేశ్‌లో దుండగుల వికృత చేష్టలు

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్‌లో విశ్వ కవి, నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ టాగోర్ చిత్రపటాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం కలకలం రేపుతోంది. ఖుల్నా రైల్వే స్టేషన్ ప్రహరీ గోడపై ఉన్న టాగోర్ కుడ్యచిత్రంపై నల్లటి సిరా పూసి వికృతం చేశారు. అంతేకాకుండా ఆయనకు, భారత్‌కు వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లను చిత్రపటం పక్కన అతికించారు. నవంబర్ 6న ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు

మిగతా 12లో..

జాబితాలో పేరు లేకపోయినా మరో ఛాన్స్

- అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం
- ఈ నెల 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలకు ఛాన్స్
- తెలంగాణ రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 08(ప్రజాజ్యోతి): ఓటరు జాబితాలో పేరు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారా..? అయితే అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ -2026 ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం

మిగతా 12లో..

నవంబర్ 23లోగా రిజిస్ట్రేషన్ చేయాలి

14 శాతం వడ్డీ వసూలుపై హైకోర్టుదే

కూకట్‌పల్లి ఫ్లాట్లపై సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఫేజ్-15లో ఇళ్ల కోసం గత 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న కొనుగోలుదారులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వివాదంలో ఉన్న 101 ఫ్లాట్లను ఈ నెల 23వ తేదీలోగా కొనుగోలుదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని తెలంగాణ హౌసింగ్ బోర్డును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ కేవీ విశ్వనాథన్,

మిగతా 2లో..



సంపాదకీయం

ఇరాన్ లో యుద్ధ భయాలు!

అమెరికా ఇరానే మధ్య యుద్ధం ఇప్పట్లో సమిసిపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే ఎన్నోసార్లు యుద్ధం జరగడం చర్చలవైపు కు మల్లడం జరిగింది. కానీ ఏ ఒక్కటి కూడా యుద్ధం ముగింపు దిశగా కార్యాచరణ జరగలేదు. కానీ మరోమారు అమెరికా తీవ్ర హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ లో భయందోళన మొదలైంది. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అణు కేంద్రాలకు సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన కీలక సమాచారం అందించే వారికి 20 మిలియన్ డాలర్ల (సుమారు రూ.177 కోట్లకు పైగా) వరకు బహుమతి ఇస్తామని అమెరికా ప్రకటించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. బ్రిటన్‌కు చెందిన 'ది టైమ్స్' పత్రిక కథనం ప్రకారం.. ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఓ అధికారి అణు కేంద్రాలకు సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. యుద్ధ పరిస్థితులు నెలకొన్న ప్రతిసారీ అణు కేంద్రాల చుట్టూ 2 నుంచి 3 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలకు ఈ మాత్రలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై నమ్మకం లేదని, ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చెప్పలేమని ఆ అధికారి వ్యాఖ్యానించినట్లు కథనం పేర్కొంది. అయోడిన్ మాత్రల్లో ఉండే పొటాషియం అయోడైడ్ (గాశ్రీుంఅబఎ ×శీఐఅఎవ) రేడియోధార్మిక అయోడిన్ శరీరంలోకి చేరినప్పుడు థైరాయిడ్ గ్రంథి దానిని గ్రహించకుండా కొంతవరకు రక్షిస్తుంది. అయితే ఇవి అన్ని రకాల రేడియేషన్ నుంచి రక్షణ కల్పించవు. వైద్య లేదా ప్రభుత్వ ఆరోగ్య అధికారుల సూచన లేకుండా ఈ మాత్రలు వేసుకోకూడదు. ఇరాన్‌లోని పికాక్స్ మౌంటైన్ అణు కేంద్రంపై అమెరికా దాడి చేసే అవకాశాలపై కూడా చర్చ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. నతాంజ్ అణు కేంద్రానికి సమీపంలోని ఈ ప్రాంతంలో భారీ భూగర్భ నిర్మాణాలు ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాంతం ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన కీలక కేంద్రంగా ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దాని అసలు స్వరూపం, అక్కడ ఉన్న పరికరాలపై పూర్తి వివరాలు బహిరంగంగా నిర్ధారణ కాలేదు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో పికాక్స్ మౌంటైన్‌పై అమెరికా దాడి చేసే అవకాశాన్ని అధికారులు తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తమకు సమాచారం ఇచ్చారని ఓ ఇరాన్ రాజకీయ జర్నలిస్టు వెల్లడించినట్లు 'ది టైమ్స్' పేర్కొంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకునే అంశాన్ని గతంలో ప్రస్తావించారు. అయితే పికాక్స్ మౌంటైన్‌పై దాడికి అమెరికా అధికారికంగా నిర్ణయం తీసుకున్నట్లు ఇప్పటివరకు ప్రకటన లేదు. మరోవైపు ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన సమాచారం అందించే వారికి 20 మిలియన్ డాలర్ల వరకు (రూ.177 కోట్లకు పైగా) బహుమతి, అవసరమైతే ఇతర ప్రాంతాలకు తరలించే అవకాశం కల్పిస్తామని అమెరికా ప్రకటించింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన కార్యక్రమం ద్వారా ఈ బహుమతిని అందించనున్నారు. ఇరాన్ అణు కేంద్రాలు, అక్కడ ఉపయోగించే పరికరాలు, అణు శాస్త్రవేత్తలు, సంబంధిత సిబ్బంది, వారి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని అమెరికా కోరుతోంది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ తో ఇరాన్ సహకారం, అణు కార్యక్రమానికి సంబంధించిన పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయని అమెరికా తన ప్రకటనలో పేర్కొంది. ముఖ్యంగా యురేనియం శుద్ధి, సెంట్రిఫ్యూజ్‌ల ఉత్పత్తి, నిల్వలకు సంబంధించిన సమాచారంపై ఆందోళన వ్యక్తం చేసింది. కారణం ఏదైనా ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు కూడా ఇబ్బందులు పడుతున్నయనే విషయాన్ని గమనించి ఇరుదేశాలు యుద్ధం ముగింపు దిశగా చర్చలు జరపాలని నిపుణులు కోరుకుంటున్నారు.

క్షిపణుల పరిధిపై స్వీయపరిమితిని ఎత్తివేసిన ఇరాన్

మొదటిపేజీ తరువాయి..

సంతరించుకుంది. టెహ్రాన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐఆర్‌జీసీ అధికార ప్రతినిధి జనరల్ హెుస్సేన్ మొహెబ్బి ఈ విషయాన్ని వెల్లడించారు. క్షిపణుల పరిధికి సంబంధించి గతంలో విధించుకున్న పరిమితి ఇక తమకు లేదని స్పష్టం చేశారు. అయితే 2,000 కిలోమీటర్లకు మించిన దూరం ప్రయాణించగల క్షిపణులు ప్రస్తుతం తమ వద్ద ఉన్నాయా అనే ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. తమ సామర్థ్యాలను మాటల్లో కాకుండా ఆచరణలో నిరూపిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరాన్ వద్ద 2,000 కిలోమీటర్లకు మించిన పరిధి కలిగిన బాలిస్టిక్ క్షిపణులు ఉన్నట్లు అధికారిక సమాచారం లేదు. ఈ పరిధిలో అరేబియా ద్వీపకల్పం మొత్తం, లెవాంట్ ప్రాంతం, ఈజిప్టులోని అధిక భాగం, గ్రీస్, బాల్కన్ ప్రాంతాల్లోని కొన్ని ప్రాంతాలు చేరుతాయి. అయితే ఇరాన్ అంతరిక్ష కార్యక్రమానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల తయారీకి ఉపయోగించే అవకాశం ఉందని అమెరికా అధికారులు గతంలో ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా తీవ్రంగా పరిగణిస్తామని మొజ్తబా ఖమేనీ ఇటీవల హెచ్చరించారు. ముప్పు ఏ స్థాయిలో ఉన్నా, ఎక్కడి నుంచి వచ్చినా దానికి తగిన ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో క్షిపణుల పరిధిపై స్వీయ పరిమితిని తొలగించినట్లు ఐఆర్‌జీసీ ప్రకటించడం పశ్చిమాసియాలో భద్రతాపరమైన ఆందోళనలను పెంచుతోంది. ఇదిలా ఉండగా యెమెన్‌లో జరిగిన వైమానిక దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. రాజధాని సనా సమీపంలోని అల్-షరియా ప్రాంతంలో జరిగి ఈ ఘటనలో మరో 30 మంది గాయపడ్డారు. ఈ విషయాన్ని హూతీ తిరుగుబాటుదారుల ఆధ్వర్యంలోని ఆరోగ్యశాఖ ప్రకటించింది. క్షతగాత్రుల్లో మహిళలు, చిన్నారులు అధికంగా ఉన్నారని తెలిపింది. ఈ దాడులకు సౌదీ అరేబియానే కారణమని హూతీలు ఆరోపించారు. దక్షిణ యెమెన్‌లోని ఓ మార్కెట్‌పై జరిగిన దాడుల్లో 30 మంది మరణించినట్లు హూతీలు ప్రకటించిన మరుసటి రోజే ఈ ఘటన జరిగింది. హర్మూజ్‌కు తూర్పు వైపున ఓ చమురు రవాణా నౌక నావికా మందుపాతరను ఢీకొని మంటల్లో చిక్కుకున్నట్లు ఇరాన్ సైన్యం వెల్లడించింది. ఆ నౌక తన నావిగేషన్ సంకేతాలను నిలిపివేసి, నిషేధిత ప్రాంతంలో ప్రయాణిస్తోందని ఆరోపించింది. అయితే నౌక ఏ దేశానికి చెందినది? ఎక్కడికి వెళ్తోంది? అనే వివరాలను వెల్లడించలేదు. మరోవైపు గాజా ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు నిరాశ్రయ పాలస్తీనీయుల కష్టాలను మరింత పెంచాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడారాల్లోకి నీరు చేరడంతో పరుపులు, దుస్తులు, నిత్యావసర వస్తువులు తడిసిపోయాయి. శిబిరాల్లోని దారులు బురదనీటితో నిండిపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యుద్ధం కారణంగా ఇళ్లు కోల్పోయిన 16 లక్షల మందికిపైగా పాలస్తీనీయులు గుడారాలు, తాత్కాలిక నివాసాల్లోనే ఉంటున్నారు. వర్షాలతో మరోసారి కఠినమైన శీతాకాలాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాకాలంలో గాజాలో 2,94,250 కుటుంబాలకు ఆశ్రయం కల్పించాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల కార్యాలయం వెల్లడించింది.

మేడిగడ్డ వద్ద పాతిపెడతా..!?

మొదటిపేజీ తరువాయి..

నువ్వు రేవంత్ రెడ్డివి కాలేవు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పాలన, సాగునీటి ప్రాజెక్టులు, ఎల్‌నినో ప్రభావం, కొడంగల్ అభివృద్ధి వంటి అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కేటీఆర్ వ్యవహారశైలిపై స్పందిస్తూ రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నంత మాత్రాన పులి కాలేదని చురకలంటించారు. తనకు గడ్డం ఉంది కాబట్టి కేటీఆర్ కూడా గడ్డం పెంచుకుంటే సరిపోదని అన్నారు. తనకు గడ్డం రావడానికే 50 ఏళ్లు పట్టిందని.. ఇక కేటీఆర్‌కు బుద్ధి రావడానికి ఇంకెన్నాళ్లు పడుతుందో అంటూ ఎద్దేవా చేశారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 3 ఏళ్లుగా ఒక్క గంట కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. రాబోయే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పు ద్వారా బీఆర్‌ఎస్‌కు తగిన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలేనని.. ఎన్నికల్లో ప్రజల తీర్పే కీలకమని ఆయన వ్యాఖ్యల సారాంశం. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు ప్రాంతానికి తగిన న్యాయం జరగలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించినప్పటికీ.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులపై ఆశించిన



స్థాయిలో దృష్టి పెట్టలేదని విమర్శించారు. 10 ఏళ్ల పాలనలో రూ.20 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ఖర్చు చేసినప్పటికీ కీలక ప్రాజెక్టులు పూర్తి కాలేదని అన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. సుమారు రూ.38 వేల కోట్లతో పూర్తయ్యే అవకాశం ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కాళేశ్వరం అంచనా వ్యయాన్ని భారీగా పెంచారని ఆరోపించారు. సుమారు రూ.1.5 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో 3 ఏళ్లకే సమస్యలు తలెత్తాయని వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం వెనుక ఉన్న కారణాలు, నాణ్యతా లోపాలు, అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం తగ్గే పరిస్థితులు ఉన్నాయని.. తెలంగాణలోనూ జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోయాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని.. రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఎల్‌నినోపై బీఆర్‌ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.


ఈ అంశంపై చర్చించేందుకు బీఆర్‌ఎస్ నేతలు అసెంబ్లీకి రావాలని ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు, భూముల వ్యవహారాలపైనా సభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. డిసెంబర్‌లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు స్పీకర్ అనుమతి కోరుతున్నామని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీలో 16 టీఎంసీల నీరు ఉంటేనే కన్నెపల్లి పంపుల ద్వారా నీటిని ఎత్తిపోయడం సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. బ్యారేజీ దెబ్బతినడంతో పంపుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్ల నిర్వహణ విషయంలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ కోరామని.. ఆ విచారణ జరగకుండా అడ్డుకున్నదెవరో బీఆర్‌ఎస్ నేతలు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ ప్రాంతానికి నీరు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా కూడా సాగునీరు అందించవచ్చన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే రైతులకు నీరు అందుతోందని, తుపాకులగూడెంకు కూడా అక్కడి నుంచే నీటిని తరలిస్తున్నామని వివరించారు.

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిని కొందరు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మక్తల్-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పాలమూరు ప్రాంత రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. కొడంగల్‌కు రావాల్సిన పరిశ్రమలను గతంలో సిరిసిల్లకు తరలించారని బీఆర్‌ఎస్‌పై ఆరోపణలు చేశారు. భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు తమ ప్రభుత్వం ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం అందిస్తోందని తెలిపారు. గతంలో ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.2 లక్షలు ఇవ్వడానికి కూడా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నామని, హైదరాబాద్-లగచర్ల ప్రాంతాన్ని ఢిల్లీ-నోయిడా తరహాలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. ప్రజలకు కష్టాలు ఎదురైనప్పుడు ప్రభుత్వం అండగా ఉండాల్సిన బాధ్యత తనపై ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు, ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని ప్రకటించారు. కొడంగల్ పర్యటనలో భాగంగా హకీంపేట, దుద్యాల మండలాల్లో రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించారు. రాష్ట్రంలో సాగునీటి లభ్యత, రైతుల అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. లగచర్ల విషయంలోనూ అబద్ధాలు చెప్పి రైతులను భయపెట్టారని సీఎం ఆరోపించారు. ఢిల్లీ-నొయిడా తరహాలో హైదరాబాద్- లగచర్ల అభివృద్ధి చెందుతుందని, లగచర్లలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్ద కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఉన్నత విద్యా సంస్థలన్నీ ఒకేచోట ఉండేలా హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. తాండూరు కందిపప్పు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని కొనియాడారు. ఇప్పుడు తాండూరు కందిపప్పు చాలా దేశాలకు ఎగుమతి అవుతోందని ఆనందం వ్యక్తం చేశారు. 'మీకన్నా నాకు ఆత్మబంధువులు ఎవరూ లేరు. కష్టకాలంలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మనమంతా ఏకమై ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొందాం' అని రేవంత్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తానని.. రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. గతంలో ఈ సమయానికి వందల టీఎంసీల నీరు అందుబాటులో ఉండేదని.. ఇప్పుడు కొన్ని ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు అడుగంటుతున్నాయని పేర్కొన్నారు. కరవు పరిస్థితులపై కొందరు చేస్తున్న వ్యాఖ్యల నేపథ్యంలో సాగునీటి ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

మహాభారతానికి యునెస్కో గుర్తింపు!

మొదటిపేజీ తరువాయి..

విశేషం కూడా ఉంది. 2024లోనే భారత్‌కు చెందిన రామచరితమానస్, పంచతంత్రం, సహృదయాలోకలోచన గ్రంథాలు అదే ప్రాంతీయ రిజిస్టర్‌లో చోటు సంపాదించాయి. ఇప్పుడు తాజాగా మరో మూడు గ్రంథాలు చేరడంతో ఈ జాబితాలో భారత్ తరఫున నమోదైన గ్రంథాల సంఖ్య ఆరుకు చేరింది. కశ్మీర్ చరిత్ర గురించి తెలుసుకోవాలంటే రాజతరంగిణి ముఖ్య ఆధారం. కల్హణుడు 12వ శతాబ్దంలో రచించిన ఈ గ్రంథంలో కశ్మీర్‌ను పాలించిన రాజులు, వారి పాలన, రాజకీయ పరిణామాలు, అప్పటి ప్రజల సామాజిక, సాంస్కృతిక జీవన విధానాలను వివరించారు. ఈ గ్రంథం ప్రత్యేకత ఏంటంటే.. కేవలం రాజుల గొప్పతనాన్ని కీర్తిస్తూ కథలు చెప్పడం మాత్రమే కాకుండా, అందుబాటులో ఉన్న ఆధారాలు, సంప్రదాయాలను పరిశీలిస్తూ చరిత్రను నమోదు చేయడం. విమర్శనాత్మక దృష్టితో గతాన్ని విశ్లేషించిన రచనగా రాజతరంగిణికి భారతీయ చరిత్ర రచనలో ప్రత్యేక స్థానం ఉంది. అందుకే దీనికి యునెస్కో గుర్తింపు రావడం విశేషం. మహాభారతం అంటే చాలా మందికి వెంటనే గుర్తుకొచ్చేది కురుక్షేత్ర యుద్ధం. కానీ ఈ మహా ఇతిహాసం పరిధి అంతకంటే ఎంతో విస్తృతమైంది. ధర్మం అంటే ఏంటి? కర్తవ్యాన్ని ఎలా నిర్వర్తించాలి? న్యాయం, అధికారం మధ్య సంఘర్షణ వచ్చినప్పుడు ఏం చేయాలి? మనుషుల మధ్య సంబంధాలు ఎలా ఉండాలి? ఎన్నో జీవిత ప్రశ్నలకు ఇందులో సమాధానాలు కనిపిస్తాయి. కౌరవులు, పాండవుల కథతో పాటు మానవ స్వభావం, నైతిక విలువలు, తాత్విక ఆలోచనలను ఇందులో విస్తృతంగా చర్చించారు. అందుకే మహాభారతం ఒక ఇతిహాసంగానే కాకుండా, తరతరాలకు జ్ఞానాన్ని అందించే గొప్ప సాంస్కృతిక సంపదగా నిలిచింది. భారతదేశంతో పాటు దక్షిణాసియాలోని అనేక ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలపై దీని ప్రభావం ఉంది. మూడో గ్రంథం కౌటిల్యుడు రచించిన అర్థశాస్త్రం. ప్రాచీన భారతదేశంలో రాజ్యపాలన, ఆర్థిక వ్యవస్థ, దౌత్య సంబంధాలు ఎలా ఉండేవో ఈ గ్రంథం వివరిస్తుంది. ఒక రాజ్యాన్ని సమర్థంగా ఎలా నడపాలి? పాలకుడికి ఉండాల్సిన లక్షణాలు ఏమిటి? ప్రజల సంక్షేమం, ఆర్థిక నిర్వహణకు ఎలాంటి విధానాలు అవసరం? ఇతర రాజ్యాలతో సంబంధాలను ఎలా కొనసాగించాలి? వంటి అంశాలపై ఇందులో లోతైన విశ్లేషణ ఉంది. రాజకీయ వ్యూహాలు, పరిపాలనా వ్యవస్థ, ఆర్థిక విధానాలు, భద్రత వంటి అంశాలను చర్చించిన ఈ రచన ప్రాచీన భారతీయ మేధో సంపదకు గొప్ప నిదర్శనం. అందుకే చరిత్ర, రాజకీయ శాస్త్రం, పరిపాలనపై ఆసక్తి ఉన్నవారికి అర్థశాస్త్రం ఇప్పటికీ ముఖ్యమైన గ్రంథంగా నిలుస్తోంది. మరోవైపు దేశవ్యాప్తంగా ఉన్న ప్రాచీన గ్రంథాలు, తాళపత్రాలను భవిష్యత్ తరాల కోసం భద్రపరచేందుకు కేంద్ర



ప్రభుత్వం జ్ఞాన భారతమ్ మిషన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా దేశంలోని పురాతన చేతి రాత ప్రతులను గుర్తించడం, వాటిని పరిరక్షించడం, డిజిటలైజ్ చేయడం చేస్తున్నారు. జ్ఞాన సంపదను కేవలం మన దేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యార్థులు, ఆసక్తి ఉన్నవారికి అందుబాటులోకి తీసుకురావాలన్నది లక్ష్యం. ఒకవైపు కశ్మీర్ చరిత్రను కళ్లకు కట్టిన రాజతరంగిణి, మరోవైపు జీవిత విలువలను బోధించే మహాభారతం, ఇంకో వైపు రాజ్యపాలన, ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ఆలోచనలను అందించే అర్థశాస్త్రం, ఇలా విభిన్న రంగాలకు చెందిన మూడు అపురూప గ్రంథాలకు యునెస్కో గుర్తింపు రావడం భారతీయ చరిత్ర, సంస్కృతి, విజ్ఞాన సంపదకు దక్కిన అరుదైన గౌరవం.

దేదీప్యమానం..

మొదటిపేజీ తరువాయి..

సాగిన ఈ వేడుకలు భక్తులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భారీ సంఖ్యలో దీపాలతో అయోధ్య తీరం గిన్నిస్ రికార్డు క్రియేట్ చేసింది. ఈ దీపోత్సవం వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్



హాజరయ్యారు. రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడి వేషధారణలో కళాకారులు పుష్పక విమానం తరహా హెలికాప్టర్ ద్వారా వేదిక వద్దకు చేరుకోవడం అందర్నీ ఆకర్షించింది. అనంతరం శ్రీరాముడి పట్టాభిషేకం, సరయు నదికి మహా హారతి నిర్వహించారు. దీపాల కాంతుల్లో రామయ్య నడయాడిన అయోధ్య నగరం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. మరోవైపు ఆకాశంలో డ్రోన్ల విన్యాసాలు భక్తులను, అయోధ్య ప్రజలను అబ్బురపరిచాయి. రెండు వేలకు పైగా డ్రోన్లతో రూపొందించిన ప్రదర్శనతో పాటు లేజర్ షోలు, త్రీడీ హోలోగ్రామ్‌ల ద్వారా రామాయణ ఘట్టాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఒకవైపు భక్తి.. మరోవైపు సంప్రదాయ కళారూపాలు, ఇంకోవైపు మోడ్రన్ టెక్నాలజీ.. దీపావళి సందర్భంగా ఇలా అయోధ్యలో నిర్వహించిన దీపోత్సవం ఆధ్యాత్మికతకు, వైభవానికి ప్రతీకగా నిలిచింది.

ఇరాన్‌తో యుద్ధమే లేదు..

ఇజ్రాయెల్‌ను నేనే కాపాడాను
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి): ఇరాన్‌తో నెలకొన్న ఘర్షణను 'యుద్ధం'గా పరిగణించలేమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో వాషింగ్టన్ గణనీయమైన పురోగతి సాధించిందని, ఘర్షణకు ముందు కంటే ఇప్పుడే తాము ఎక్కువ చమురును పొందుతున్నామని పేర్కొన్నారు. "గత ఐదు నెలలుగా ఈ ఘర్షణలో ఎవరూ గాయపడలేదు, చనిపోలేదు. అలాంటప్పుడు దీన్ని యుద్ధం అని ఎలా అంటారు? ఇది యుద్ధం కాదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యల భవిష్యత్ కార్యాచరణపై అనిశ్చితి కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికీ సైనిక ప్రత్యామ్నాయాలపై చర్చిస్తున్నప్పటికీ, ఇది యుద్ధం కాదని ఆయన నొక్కి చెప్పడం గమనార్హం. మరోవైపు, ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారకుండా తాను అడ్డుకోకపోయి ఉంటే, ఈ రోజు ఇజ్రాయెల్ సహా మొత్తం పశ్చిమాసియా ఉనికిలో ఉండేది కాదని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు. ఇరాన్ అణు ఆశయాలను అడ్డుకోవడంలో తన పాత్ర అందరికీ తెలిసినా, ఎవరూ బహిరంగంగా అంగీకరించరని ఆయన పేర్కొన్నారు. "నేను ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా ఆపకపోతే ఇజ్రాయెల్, వాస్తవానికి మొత్తం పశ్చిమాసియా ఈరోజు ఉండేది కాదు. ఈ నిజాన్ని ఎవరూ చెప్పరు, కానీ అందరికీ తెలుసు!" అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. ఇరాన్ అణ్వస్త్రాలను అభివృద్ధి చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా 2025, 2026 సంవత్సరాల్లో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలపై భారీ దాడులు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ దాడుల వల్ల ఇరాన్ అణు కార్యక్రమానికి ఎంత నష్టం వాటిల్లిందనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. అక్టోబర్‌లో వెలువడిన కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ (సీఆర్‌ఎస్) నివేదిక ప్రకారం.. ఈ దాడులు ఇరాన్ అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఎంతవరకు ప్రభావితం చేశాయో చెప్పడం కష్టమని పేర్కొంది. అంతేకాకుండా గతంలో చేసిన అంచనాల ప్రకారం, ఇరాన్ అసలు అణ్వస్త్రాలను నిర్మించడం లేదని కూడా ఆ నివేదిక గుర్తు చేసింది. మరోవైపు, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని, అణ్వస్త్రాలను అభివృద్ధి చేసే ఉద్దేశం తమకు లేదని ఇరాన్ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది.

భూమి రక్షణ కవచానికి భారీ బీటలు..

శాస్త్రవేత్తల పరిశోధనలో షాకింగ్ నిజాలు!

న్యూఢిల్లీ, నవంబర్ 08(ప్రజాజ్యోతి):

భూమి చుట్టూ ఉన్న అత్యంత బలమైన సహజ రేడియేషన్ కవచాలలో ఒకటైన వాన్ అలెన్ బెల్ట్‌కు భారీ సౌర తుపాన్ల వల్ల బీటలు పడతాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ గ్రహం చుట్టూ ఉన్న అంతరిక్షాన్ని శక్తిమంతమైన కణాల నుండి భూమి అయస్కాంత క్షేత్రం ఎలా కాపాడుతుందనే దానిపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను పూర్తిగా మార్చివేసింది. భూమి చుట్టూ ఉన్న ఈ రక్షణ వలయం అనుకున్నంత పటిష్ఠంగా లేదని తాజా పరిశోధన స్పష్టం చేసింది. ఈ వివరాలు 'జియోఫిజికల్ రీసెర్చ్ లెటర్స్' అనే జర్నల్‌లో అక్టోబర్ 26న ప్రచురితమయ్యాయి. భూమి చుట్టూ రెండు డోనట్ ఆకారపు ప్రాంతాలలో వాన్ అలెన్ రేడియేషన్ బెల్టులు విస్తరించి ఉన్నాయి. భూమి అయస్కాంత క్షేత్రం ద్వారా బంధించబడిన ఎలక్ట్రికల్ చార్జ్ ఉన్న కణాలు ఇందులో ఉంటాయి. లోపలి బెల్ట్‌లో అధిక సంఖ్యలో శక్తిమంతమైన ప్రోటాన్లు ఉండగా, బయటి బెల్ట్‌లో సౌర కార్యకలాపాల ద్వారా ప్రభావితమయ్యే ఎలక్ట్రాన్లు ఎక్కువగా ఉంటాయి. ఈ బెల్టులు భూమిని కొన్ని రకాల రేడియేషన్ల నుంచి కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. దశాబ్దానికి పైగా, ఈ లోపలి బెల్ట్ ఒక అభేద్యమైన కవచంలా పనిచేస్తుందని, 'కిల్లర్ ఎలక్ట్రాన్లు' అని పిలిచే అత్యంత శక్తివంతమైన కణాలను భూమికి దగ్గరగా రాకుండా అడ్డుకుంటుందని శాస్త్రవేత్తలు భావించారు. అయితే, 2024 మే నెలలో సంభవించిన అత్యంత శక్తిమంతమైన సౌర తుపాను ఈ నమ్మకాన్ని తలకిందులు చేసింది. ఈ తుపాను సమయంలో, అత్యంత శక్తిమంతమైన ఎలక్ట్రాన్లు రక్షిత ప్రాంతంగా భావిస్తున్న లోపలి బెల్ట్‌లో ప్రవేశించినట్లు పరిశోధకులు గుర్తించారు. జపాన్‌కు చెందిన 'అరసే' శాటిలైట్ ఈ కీలకమైన డేటాను రికార్డ్ చేసింది. ఈ శాటిలైట్ 2017 నుంచి భూమి రేడియేషన్ బెల్టులను నిరంతరం పర్యవేక్షిస్తోంది.

2024 మేలో సంభవించిన సౌర తుపానును అత్యధిక కేటగిరీ అయిన +5 జియోమాగ్నెటిక్ తుపానుగా వర్గీకరించారు. సూర్యుడి నుంచి వెలువడిన శక్తిమంతమైన సౌర మంటలు, కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల ఫలితంగా భారీ మొత్తంలో చార్జ్ పార్టికల్స్ భూమి వైపు దూసుకొచ్చాయి. ఈ తుపాను భూమి చుట్టూ ఉన్న ప్లాస్మాస్పియర్ అనే ప్రాంతంలో చల్లని ప్లాస్మా పరిమాణాన్ని గణనీయంగా తగ్గించింది. దీనివల్ల 'కోరస్ వేవ్స్'గా పిలిచే విద్యుదయస్కాంత తరంగాలు ఏర్పడి, ఎలక్ట్రాన్‌లను అత్యధిక శక్తులకు వేగవంతం చేశాయి. తుపానుకు ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే, దాదాపు మూడు మెగాఎలక్ట్రాన్‌వోల్ట్‌ల శక్తి ఉన్న ఎలక్ట్రాన్‌ల సంఖ్య 5,000 రెట్లు పెరిగినట్లు పరిశోధకులు గుర్తించారు. కాంతి వేగానికి దగ్గరగా ప్రయాణించే ఈ 'కిల్లర్ ఎలక్ట్రాన్లు' శాటిలైట్ల రక్షణ కవచాలను సైతం ఛేదించుకుని లోపలికి చొచ్చుకుపోగలవు. ఇవి శాటిలైట్లలోని సున్నితమైన ఎలక్ట్రానిక్ పరికరాలను దెబ్బతీయగలవు, వాటి జీవితకాలాన్ని తగ్గించగలవు. అలాగే, అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములకు రేడియేషన్ ముప్పును పెంచుతాయి. జపాన్‌కు చెందిన నగోయా విశ్వవిద్యాలయ స్పేస్ ఫిజిసిస్ట్ యోషిజుమి మియోషి నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన చేసింది. ఈ ఆవిష్కరణ అంతరిక్ష వాతావరణ అంచనాలను మెరుగుపరచడానికి, శాటిలైట్లు, వ్యోమనౌకలు, వ్యోమగాముల భద్రతకు సంబంధించిన ప్రమాదాలను అంచనా వేయడానికి ఎంతగానో సహాయపడుతుందని వారు తెలిపారు.

నవంబర్ 23లోగా రిజిస్ట్రేషన్ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ అరుణ్ పల్లితో కూడిన ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వాయిదాల చెల్లింపుల్లో జాప్యం జరిగిన వారి నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయాలా? వద్దా? అనే అంశాన్ని హైకోర్టు తేల్చే వరకు వేచి చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, వడ్డీ వివాదం తేలే వరకు కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకూడదని పేర్కొంటూ, తక్షణమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. హైకోర్టులో కేసు పరిష్కారమయ్యే వరకు ఈ ఇళ్లను ఇతరులకు విక్రయించడం లేదా బదిలీ చేయడం వంటి చర్యలు చేపట్టరాదని అటు హౌసింగ్ బోర్డుకు, ఇటు కొనుగోలుదారులకు న్యాయస్థానం ఆంక్షలు విధించింది. 2009లో హౌసింగ్ బోర్డు 'సంపూర్ణం' పథకం కింద కేపీహెచ్‌బీలో ఇళ్లను కేటాయించింది. తొలుత ఫ్లాట్ ధరను రూ.30.80 లక్షలుగా నిర్ణయించి, ఆ తర్వాత దానిని రూ.47.85 లక్షలకు పెంచడంతో వివాదం మొదలైంది. నిర్మాణంలో జాప్యం, అదనపు ధరల వసూలుపై కొనుగోలుదారులు వినియోగదారుల ఫోరం నుంచి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) వరకు న్యాయపోరాటం చేశారు. బోర్డు వైపు నుంచే జాప్యం జరిగిందని నిర్ధారించిన ఎన్‌సీడీఆర్‌సీ, కొనుగోలుదారుల నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయడం సమర్థనీయం కాదని గతంలో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ హౌసింగ్ బోర్డు తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా.. తమ వైపు నుంచి జరిగిన ఆలస్యానికి 6 శాతం వడ్డీ చెల్లిస్తామని, అయితే కొనుగోలుదారుల నుంచి మాత్రం 14 శాతం వడ్డీ వసూలుకు అనుమతించాలని బోర్డు కోరింది. బోర్డు వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, బాధితుల 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన విప్లవ వీరుడు భగవాన్ బీర్సా ముండా

- నవంబర్ 15న జనజాతీయ గౌరవ్ దివస్‌ను ఘనంగా నిర్వహించాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు పండిట్ జాదవ్ పిలుపు





నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (ప్రజాజ్యోతి) : గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వాభిమానం కోసం తన జీవితాన్ని అంకితం చేసి పోరాడిన మహా విప్లవ వీరుడు భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు పండిట్ జాదవ్ పిలుపునిచ్చారు. నవంబర్ 15న నిర్వహించనున్న జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా భగవాన్ బీర్సా ముండా చేసిన త్యాగాలను, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు.

శనివారం ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకల నిర్వహణపై జిల్లా కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రావుల రాంనాథ్, పండిట్ జాదవ్ మాట్లాడుతు గిరిజన సమాజ హక్కుల పరిరక్షణ, ఆత్మగౌరవం కోసం బీర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.

సబ్ కా సాత్ -- సబ్ కా వికాస్ -- సబ్ కా విశ్వాస్ నినాదంతో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు.

అలాగే నిర్మల్ జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు.

భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకల షెడ్యూల్

నవంబర్ 12: జయంతి వేడుకలపై మీడియా సమావేశం.

నవంబర్ 13, 14: బీర్సా ముండా విగ్రహాల శుద్ధీకరణ కార్యక్రమాలు.

నవంబర్ 14 సాయంత్రం: దీపోత్సవ కార్యక్రమం.

నవంబర్ 15: భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకలు, జనజాతీయ గౌరవ్ దివస్ నిర్వహణ.

అదేవిధంగా జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గిరిజన సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొని భగవాన్ బీర్సా ముండా ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా కార్యశాలలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్లావత్ మోహన్ నాయక్, సూరజ్ నాయక్, ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్, కార్యదర్శులు కిషోర్, ప్రకాష్ నాయక్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులతో గౌరవప్రదంగా వ్యవహరించాలి

- పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందించాలి
- కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా




మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): బాధితులు తమ సమస్యల కారణంగా తీవ్ర మానసిక వేదన, ఆందోళనలో ఉంటారని, వారిని మరింత ఇబ్బందులకు గురిచేయకుండా పోలీసులు అత్యంత సున్నితత్వంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని సీపీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సిపి మాట్లాడారు. కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానాల్లో సమర్పించాలని, కేసుల విచారణను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. కోర్టు సమన్లను సకాలంలో అందజేయడంతో పాటు వాటి వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. మూడేళ్లు, అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రొక్లమేషన్ ఆదేశాలను సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు, బాధితులు, సాక్షులు నిర్ణీత తేదీల్లో కోర్టుకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నాణ్యమైన దర్యాప్తు, పక్కా ఆధారాల సేకరణ, సాక్షుల హాజరు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ద్వారా కేసుల్లో శిక్షల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఆధారాలతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కూడా కేసుల నిరూపణలో కీలకమని, సాక్షుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దర్యాప్తులో సమస్యలు లేదా జాప్యానికి కారణమయ్యే అంశాలు ఎదురైతే సంబంధిత ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైతే ఉన్నతాధికారుల స్థాయిలో తగిన సూచనలు, సహకారం అందిస్తామని తెలిపారు. దర్యాప్తు నుంచి న్యాయస్థానంలో విచారణ వరకు ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని ఆదేశించారు. కోర్టు విచారణ వేగవంతం అయ్యేలా సంబంధిత మేజిస్ట్రేట్‌లతో సమన్వయం చేసుకుంటూ కేసుల పురోగతిని వివరించాలని సూచించారు. కోర్టు విచారణలకు సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. తమ విధుల ద్వారా బాధితులకు న్యాయం చేస్తూ పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులను పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, తాండూర్ సీఐ దేవయ్య, సీసీఆర్‌బీ ఎస్ఐలు ఉపేందర్, వినీత, సీసీ సందీప్, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక వైభవానికి సప్తతి మణిహారం..

- శ్రీ వైష్ణవ సిద్ధాంత ప్రచారంలో చిన్న జీయర్ స్వామివారి విశిష్ట సేవలు!
- భగవద్రామానుజుల సమతా సందేశాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న మహనీయులు
- ముచ్చింతల్‌లో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ
- వేద సంప్రదాయ పరిరక్షణ.. సమాజ సేవ.. భక్తి తత్వ ప్రచారమే జీవిత లక్ష్యం




నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (ప్రజాజ్యోతి) : భారతీయ ఆధ్యాత్మిక, సనాతన ధర్మ సంప్రదాయాలకు విశిష్ట సేవలందిస్తూ, శ్రీ వైష్ణవ సిద్ధాంత ప్రచారానికి తన జీవితాన్ని అంకితం చేసిన పరమ పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 70వ (సప్తతి) తిరునక్షత్ర మహోత్సవం ఆధ్యాత్మిక లోకానికి ఒక విశేష పర్వదినం. భగవద్రామానుజాచార్యుల విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, దివ్యప్రబంధాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్న స్వామివారి ఆధ్యాత్మిక ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం.

గురుపరంపరలో వికసించిన ఆధ్యాత్మిక ప్రస్థానం : 1956 నవంబర్ 3న జన్మించిన చిన్న జీయర్ స్వామివారు బాల్యం నుంచే ఆధ్యాత్మిక విద్యపై విశేష ఆసక్తిని కనబరిచారు. మహనీయులైన గురువుల వద్ద వేద, వేదాంత శాస్త్రాలను అభ్యసించి, శ్రీ వైష్ణవ గురుపరంపరలో సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు. తన ఆచార్యుల ఆశయాలను కొనసాగిస్తూ భగవద్రామానుజుల విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని దేశ విదేశాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. భక్తి, జ్ఞానం, శరణాగతి, భగవత్ కైంకర్యం అనే మూల సూత్రాలను ప్రజలకు తెలియజేస్తూ ఆధ్యాత్మిక చైతన్యానికి విశేష కృషి చేస్తున్నారు.

శ్రీ వైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు విశేష కృషి : వేదాధ్యయనం, దివ్యప్రబంధ పారాయణం, యజ్ఞయాగాదులు, ఆగమ సంప్రదాయాలు, దేవాలయ సంస్కృతి పరిరక్షణకు స్వామివారు విశేష ప్రాధాన్యతనిస్తున్నారు. యువతలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు విద్యా కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. 1982లో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌ను ప్రారంభించి విద్య, వైద్యం, సామాజిక సేవ, ఆధ్యాత్మిక ప్రచారం వంటి విభిన్న రంగాల్లో సేవా కార్యక్రమాలకు పునాదులు వేశారు. దేశ విదేశాల్లో భక్తులను, సేవకులను ఒకే ఆధ్యాత్మిక వేదికపైకి తీసుకువస్తూ సనాతన ధర్మ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారు.

ముచ్చింతల్‌లో సమతామూర్తి.. ప్రపంచానికి సమానత్వ సందేశం : చిన్న జీయర్ స్వామివారి ఆధ్యాత్మిక సంకల్పానికి ప్రతీకగా హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల్‌లో నెలకొల్పిన భగవద్రామానుజాచార్యుల 216 అడుగుల పంచలోహ విగ్రహం 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. 2022 ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మహత్తర ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.

కేవలం ఒక భారీ విగ్రహంగానే కాకుండా, సమానత్వం, సామాజిక సమరసత, భక్తి, మానవతా విలువలకు ప్రతీకగా ఈ ప్రాంగణం రూపుదిద్దుకుంది. భగవద్రామానుజులు సమాజంలోని ప్రతి ఒక్కరికీ భగవంతుని సన్నిధిలో సమానమైన స్థానం ఉందని చాటిచెప్పిన మహనీయులు. వారి సందేశాన్ని నేటి తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ మహత్తర నిర్మాణం ఆవిష్కృతమైంది.

108 దివ్యదేశాల వైభవం.. భక్తులకు అపూర్వ దర్శనానుభూతి : స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో 108 దివ్యదేశాల నమూనా ఆలయాలను ఏర్పాటు చేయడం విశేషం. భగవద్రామానుజుల జీవిత చరిత్ర, బోధనలు, శ్రీ వైష్ణవ సంప్రదాయ విశిష్టతలను వివరించే విద్యా ప్రదర్శనశాల, వేద గ్రంథాలయం, పరిశోధనా కేంద్రం తదితర ఏర్పాట్లు ఈ ప్రాంగణానికి మరింత విశిష్టతను చేకూర్చాయి. స్వర్ణ రామానుజుల దర్శనం, సమతా మూర్తికి నిర్వహించే ప్రత్యేక సేవలు భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నాయి.

సప్తతి వేడుకలు.. ఆధ్యాత్మిక సేవలకు నూతన స్ఫూర్తి : ఏడు దశాబ్దాల జీవిత ప్రస్థానంలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, గురుభక్తిని, సేవా తత్పరతను సమన్వయం చేస్తూ లక్షలాది మందికి మార్గదర్శకులుగా నిలుస్తున్న చిన్న జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్రం భక్తులకు ఆనందోత్సాహాలను కలిగించే పవిత్ర సందర్భం.

ఈ సప్తతి వేడుకల సందర్భంగా ఒక 6నెలల ముందునుంచే ఊరురా ,ప్రతి వాడవాడలా శ్రీ రామ కళశాలను తీసుకవెళ్ళి శ్రీ రామ హృదయం పేరుతో అనేక సత్సంగ్ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారు స్థాపించిన వికాసతరంగిణి ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం ,రామాయణం లాంటి సామూహిక పారాయణాలు చేశారు. నిర్మల్ జిల్లాలో వికాసతరంగిణి అధ్యక్షులు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్ ,దాస్యం సునీత ,విమలా రెడ్డి ,వొద్దిపర్తి రమణా చార్యులు ,డాక్టర్ హన్మంతరావ్ పలువురు ఇంటింట రామ కళశాలను తీసుకునివెళ్ళి సప్తతి వేడుకలు జరోపారు.

ఈ సందర్భంగా జగదాచార్యుల ఆశీస్సులతో శ్రీ వైష్ణవ సంప్రదాయం మరింతగా విస్తరించాలని, వేద ధర్మ పరిరక్షణకు వారి సేవలు నిరంతరం కొనసాగాలని, సమాజంలో భక్తి, ధర్మం, సమానత్వం, మానవతా విలువలు పరిఢవిల్లాలని నిర్మల్ జిల్లాకు చెందిన వికాసతరంగిణి స్వామి వారి భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

అజ్ఞానాంధకారాన్ని తొలగించి
జ్ఞానజ్యోతులు వెలిగించేదే దీపావళి!

- నరకాసుర సంహారం చెడు ప్రవృత్తులపై దైవశక్తి విజయానికి ప్రతీక
- అభ్యంగన స్నానం, ప్రాతఃకాల హారతులు, లక్ష్మీపూజలతో ఆధ్యాత్మిక శోభ
- శ్రీ విశిష్టాద్వైత సంప్రదాయంలో దీపావళి పర్వదినానికి విశిష్ట స్థానం




నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (ప్రజాజ్యోతి) : భారతీయ సనాతన ధర్మ సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన పర్వదినాలలో దీపావళికి ప్రత్యేక స్థానం ఉందని విశ్రాంత గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, శ్రీ వైష్ణవ సంప్రదాయ సంపన్నులు, నిత్య గోదారంగనాథ ఆరాధకులు గోవిందుల శ్యామ్ సుందరాచార్యులు తెలిపారు. దీపావళి అనేది కేవలం దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చుకునే పండుగ మాత్రమే కాదని, అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును మన జీవితాల్లో నింపుకునే పవిత్రమైన ఆధ్యాత్మిక పర్వదినమని ఆయన వివరించారు.

నరకచతుర్దశి -- దుష్టశక్తులపై దైవశక్తి విజయం : నరకచతుర్దశి పర్వదినానికి పురాణాలలో విశేష ప్రాధాన్యత ఉందని, శ్రీమహావిష్ణువు శ్రీకృష్ణ పరమాత్మ రూపంలో సత్యభామాదేవి సహకారంతో నరకాసురుడిని సంహరించి లోకాలకు విముక్తి కల్పించిన రోజుగా ఈ పర్వదినాన్ని ఆచరిస్తారని తెలిపారు. నరకాసురుడు ప్రజలను, దేవతలను బాధిస్తూ అధర్మానికి ప్రతిరూపంగా నిలిచాడని, అతని సంహారం ద్వారా ధర్మం ఎప్పటికైనా అధర్మంపై విజయం సాధిస్తుందనే సందేశం ప్రపంచానికి అందిందన్నారు. నరకాసుర సంహారం కేవలం ఒక రాక్షసుడి అంతం మాత్రమే కాదని, మనిషిలోని అహంకారం, క్రోధం, లోభం, మదం వంటి దుర్గుణాలను తొలగించుకోవాలనే ఆధ్యాత్మిక సందేశమని పేర్కొన్నారు.

ఉదయాత్పూర్వ హారతులు -- ఆరోగ్య, ఐశ్వర్యాలకు శుభసూచకం : నరకచతుర్దశి రోజున సూర్యోదయానికి ముందే నిద్రలేచి, ఇంటి పెద్దలు కుటుంబ సభ్యులకు హారతులు ఇవ్వడం సంప్రదాయంగా వస్తోందని తెలిపారు. ఈ ఆచారాన్ని మంగళప్రదమైనదిగా భావిస్తారని, నరకాసుర సంహారంతో కలిగిన ఆనందానికి, అంధకారంపై వెలుగు సాధించిన విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.

ప్రాతఃకాలంలో హారతులు స్వీకరించి దైవస్మరణతో రోజును ప్రారంభించడం శుభప్రదమని తెలిపారు.

అభ్యంగన స్నానం -- పవిత్రతకు ప్రతీక : దీపావళి పర్వదినాన సూర్యోదయానికి ముందే నువ్వుల నూనెతో తలంటుకొని, శాస్త్రోక్తంగా అభ్యంగన స్నానం ఆచరించడం ఎంతో విశిష్టమైనదని చెప్పారు. సంప్రదాయంలో ఈ స్నానాన్ని గంగాస్నానంతో సమానమైన పుణ్యప్రదమైన ఆచారంగా భావిస్తారని తెలిపారు. శరీర శుద్ధితో పాటు మనస్సును కూడా పవిత్రమైన ఆలోచనలతో నింపుకోవడం ఈ ఆచారంలోని అంతరార్థమని పేర్కొన్నారు. అనంతరం నూతన వస్త్రధారణ చేసి, ఇష్టదైవాన్ని ఆరాధించి, పెద్దల ఆశీస్సులు తీసుకోవడం మన సంస్కృతిలో భాగమన్నారు.

లక్ష్మీపూజ -- సంపదతో పాటు సద్గుణాల సంపాదన : దీపావళి రోజున గృహాలలోనే కాకుండా వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలలో కూడా శ్రీమహాలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ముఖ్యంగా వ్యాపారులు తమ ఖాతా పుస్తకాలు, ధనాన్ని, వ్యాపారానికి సంబంధించిన వస్తువులను అమ్మవారి సన్నిధిలో ఉంచి పూజలు నిర్వహిస్తారని వివరించారు. శ్రీమహాలక్ష్మి అనుగ్రహంతో వ్యాపారాభివృద్ధి, కుటుంబ సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థిస్తారని చెప్పారు. అయితే సంపద అంటే కేవలం ధనం మాత్రమే కాదని, ధర్మబద్ధమైన సంపాదన, దానగుణం, దయ, వినయం, సంతృప్తి కూడా నిజమైన ఐశ్వర్యాలేనని గుర్తించాలన్నారు.

దీపాల వెలుగులు -- ఆధ్యాత్మిక సందేశాలు : సాయంత్రం వేళ ఇళ్ల ముందు, దేవాలయాల్లో, తులసికోట వద్ద దీపాలు వెలిగించడం దీపావళి వేడుకల్లో ప్రధానమైన ఆచారమని తెలిపారు. దీపం మనలోని ఆత్మజ్ఞానానికి ప్రతీక అని, ఒక దీపం మరొక దీపాన్ని వెలిగించినంత మాత్రాన తన వెలుగును కోల్పోదని, అలాగే జ్ఞానాన్ని ఇతరులకు పంచడం వల్ల మన జ్ఞానం మరింత వృద్ధి చెందుతుందని వివరించారు. ఇంటింటా దీపాలు వెలిగించడం ద్వారా లోకమంతా సుఖశాంతులతో విరాజిల్లాలని ప్రార్థించే గొప్ప భావన ఈ పండుగలో అంతర్లీనంగా ఉందన్నారు.

బాణాసంచా -- ఆనందోత్సాహాలకు ప్రతీక :

దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం కూడా ప్రజల ఆనందోత్సాహాలకు ప్రతీకగా కొనసాగుతోందని తెలిపారు. అయితే సంప్రదాయ వేడుకలను ఆనందంగా జరుపుకునే క్రమంలో పర్యావరణ పరిరక్షణ, శబ్ద కాలుష్య నియంత్రణ, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో, పరిమితంగా బాణాసంచా కాల్చాలని, ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.

ధర్మం, భక్తి, సౌభ్రాతృత్వాలకు ప్రతీక దీపావళి :

శ్రీ వైష్ణవ సంప్రదాయంలో శ్రీమహావిష్ణువు, శ్రీమహాలక్ష్మి అనుగ్రహాన్ని కోరుతూ భక్తితో పూజలు నిర్వహించడం, భగవన్నామస్మరణ, ఆచార్యుల ఆశీస్సులు పొందడం ఎంతో ప్రాధాన్యత కలిగినవని గోవిందుల శ్యామ్ సుందరాచార్యులు తెలిపారు. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరిలో భక్తి, ధర్మచింతన, దానగుణం, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని, శ్రీమన్నారాయణుడు, శ్రీమహాలక్ష్మి కృపాకటాక్షాలు సర్వజనులపై ప్రసరించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు.

14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ టీకాతో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పు తగ్గింపు

- మంచిర్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో..
- జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం




మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ముందస్తు నివారణ చర్యలు, వైద్య పరీక్షల ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా శనివారం మంచిర్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శనివారం నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు మాతా శిశు సంరక్షణ కేంద్రం సంచాలకులు డాక్టర్ కుమారస్వామితో కలిసి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, టీకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ధర్నాలో ఉన్నప్పటికీ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెతకుండా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రతి చిన్నారికి నిర్ణీత సమయంలో టీకాలు అందేలా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, వైద్య సిబ్బంది సమన్వయంతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నిర్ణీత సమయంలో టీకాలు ఇప్పించి కార్యక్రమానికి సహకరించాలని కోరారు. క్యాన్సర్ వ్యాధిని నివారించడంలో బాల్యం నుంచే తగిన జాగ్రత్తలు పాటించడం, అవసరమైన టీకాలు వేయించడం, ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు వైద్యుల సలహా మేరకు హెచ్‌పీవీ టీకా ఇప్పించడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. అదేవిధంగా 30 సంవత్సరాలు పైబడిన మహిళలు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు, ప్రతి ఒక్కరూ నోటి క్యాన్సర్‌కు సంబంధించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా అనేక అసంక్రమిత వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పొగాకు, గుట్కా, ఖైనీ, ధూమపానం, మద్యపానం అలవాట్ల కారణంగా క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని, వీటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కారణం తెలియకుండా బరువు తగ్గడం, శరీరంలో గడ్డలు ఏర్పడటం, నోటిలో పుండ్లు తగ్గకపోవడం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘకాలిక దగ్గు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్యాన్సర్ అంటే మరణశిక్ష కాదని, ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే వ్యాధిని జయించే అవకాశాలు మెరుగుపడతాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్ఫురుణ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్ వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, దూప్‌సింగ్, ఆర్.ఎస్. పద్మ, శ్రీనివాస్, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, నర్సింగ్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది సమన్వయంతో అందరికీ నిర్ణీత సమయంలో టీకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

కామన్ పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

జన్నారం, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర నందు నాయక్ ఆధ్వర్యంలో కామన్ పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షులుగా కొత్తపెల్లి రామన్న,అధ్యక్షులుగా కామెర పోచయ్య, ఉపాధ్యక్షులుగా కందుకూరి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కత్తెరపాక రాజేష్, కార్యదర్శులుగా వంగల శేఖర్, జునుగురు వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా తోకల అశోక్, సోషల్ మీడియాగా పేరం శేఖర్, జునుగురి కిరణ్, సలహాదారులుగా అచ్చే వెంకన్న, మునిగేలా భాస్కర్, గంధం చిన్నయ్య, తాళ్లపెల్లి రాజేష్, గంధం గంగన్న ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ముజాఫర్ అలీఖాన్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల మాణిక్యం, గొర్రె మహేష్ యాదవ్, మండల నాయకులు మచ్చ శంకరయ్య, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోడిజుట్టు రాజ్జన్న, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయాలు చేపట్టాలి

- ప్రభుత్వ నిర్ణీత ధరలకే బియ్యం అమ్మకాలు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణకు చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన బియ్యం విక్రయాల అవుట్‌లెట్‌ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసీల్దార్ కృష్ణతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం అమ్మకాలు జరిగేలా రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారు లతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాయని, వ్యాపారులు, ట్రేడర్లు అధికారులకు సహకరించాలని కోరారు. అవుట్‌లెట్‌లో నిబంధనల ప్రకారం 26 కిలోల బి.పి.టి. న్యూ రైస్ బస్తాను రూ. 1,326కు, పాత బియ్యం బస్తాను రూ. 1,612కు, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం బస్తాను రూ. 1,872కు, జై శ్రీరామ్ పాత బియ్యం బస్తాను రూ. 2,028కు విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని నిర్ణీత ధరలకు అందించడమే ఈ అవుట్‌లెట్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు

- పెద్దగూడెంలో 35 మందికి ఇందిరమ్మ ప్లాట్ల పట్టాల పంపిణీ
- మిగిలిన అర్హులకు త్వరలో లక్కీడిప్ ద్వారా కేటాయింపు

వనపర్తి ప్రతినిధి, నవంబరు 7 (ప్రజాజ్యోతి):
సొంతింటి కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వనపర్తి డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దగూడెం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ప్లాట్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి



ఆయన పాల్గొన్నారు. తొలి విడతగా 35 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని, నిరుపేదలకు ఇంటి స్థలాలు అందించడం ద్వారా వారి సొంతింటి కల సాకారమయ్యేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ పెద్దగూడెంలో మొత్తం 145 మంది లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించాల్సి ఉండగా, తొలి విడతలో 35 మందికి పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన అర్హులకు త్వరలో గ్రామపంచాయతీ కార్యాలయంలో లక్కీడిప్ నిర్వహించి పారదర్శకంగా పట్టాలు కేటాయిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్ వినోద్‌కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోలికమ్మ, మాజీ సర్పంచ్ జానకి కొండన్న, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండ్ల వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

- రోడ్డు విస్తరణ అనంతరం అదే ప్రాంతంలో శాశ్వత దుకాణాలు
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి, నవంబరు 7 (ప్రజాజ్యోతి):
పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో డిపో రోడ్డులో పండ్ల వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం పండ్ల వ్యాపారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకు



న్నారు. వ్యాపారులు ఉపాధి కోల్పోకుండా పాత మార్కెట్ యార్డు (పాత గంజి)లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి దుకాణాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన అనంతరం ప్రస్తుతం వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రాంతంలోనే శాశ్వత దుకాణాలు ఏర్పాటు చేసి ఇస్తామని భరోసా ఇచ్చారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణాభివృద్ధికి వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు. అభివృద్ధి పనులతో పాటు చిరు వ్యాపారుల జీవనోపాధికి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరె రాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, బ్రహ్మంచారి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వాకిటి ఆదిత్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో తిరుమలయ్య గుట్ట అభివృద్ధి

- భక్తులకు, పర్యాటకులకు ఆధునిక వసతులు కల్పిస్తాం
- రహదారి, తాగునీరు, హరిత హోటల్ నిర్మాణానికి ప్రణాళిక

వనపర్తి, నవంబరు 7 (ప్రజాజ్యోతి):
తిరుమలయ్య గుట్టను ఆధ్యాత్మిక క్షేత్రంతో పాటు సుందరమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ నిధులతో కొండకు మెరుగైన రహదారి, తాగునీటి సౌకర్యం, హరిత హోటల్ నిర్మాణం, పర్యాటకులు విశ్రాంతి తీసుకునేందుకు వసతులు తదితర



మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. శనివారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా తిరుమలయ్య గుట్టను సందర్శించిన ఎమ్మెల్యే మెట్ల మార్గంలో కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పరిసరాలు, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమలయ్య గుట్టకు ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, భక్తులతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. నిధులను సద్వినియోగం చేసుకుని కుటుంబ సమేతంగా సందర్శించే వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి నెల 7వ తేదీన వనపర్తి ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమల తిరుపతికి వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటున్నారని, అదే విధంగా స్థానికంగా ఉన్న తిరుమలయ్య గుట్ట వేంకటేశ్వర స్వామివారిని కూడా భక్తులు సందర్శించాలని కోరారు. ప్రతి నెల 7వ తేదీన స్థానిక భక్తులు గుట్టకు వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరె రాములు, మండల అధ్యక్షుడు రవి యాదవ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవంబర్ 21లోగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలి:జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులకు మరో అవకాశం

గద్వాల నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో భాగంగా గైర్హాజరు,వలస,మరణం,డూప్లికేట్ కేటగిరీల్లో గుర్తించబడిన కారణాలతో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లకు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ తెలిపారు.అర్హులైన వారు నవంబర్ 21వ తేదీలోగా అవసరమైన ఫారాలు సమర్పించి తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లు చేర్చుకోవచ్చని శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.భారత ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం గద్వాల,అలంపూర్ నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సంబంధిత పోలింగ్ కేంద్రాలు,గ్రామ పంచాయతీ కార్యాలయాలు,పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల్లో తిరిగి ప్రదర్శించే ఏఎస్‌డీఈ జాబితాల్లో తమ పేర్లను పరిశీలించుకోవాలని తెలిపారు.ఈ జాబితాలు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.నివాసం మార్చని ఓటర్లు పూర్తిచేసిన ఎన్యుమరేషన్ ఫారంతో పాటు గతంలో ఫారం సమర్పించలేకపోయిన కారణాలను వివరిస్తూ అనుబంధం–బి సమర్పించాలని సూచించారు.నివాసం మార్చిన వారు కొత్త చిరునామా,సంబంధిత నియోజకవర్గ వివరాలతో కూడిన అనుబంధం–సి,చిరునామా ధ్రువీకరణ పత్రాలు, ఎన్యుమరేషన్ ఫారాన్ని ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారికి అందజేయవచ్చని తెలిపారు.రాష్ట్ర పరిధిలోనే నివాసం మార్చిన వారికి ఈ ప్రత్యేక ప్రక్రియలో ఫారం–8 సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.చిరునామా ధ్రువీకరణ పత్రాలు లేని నిరాశ్రయుల విషయంలో సంబంధిత బూత్ స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో నిర్వహించే పరిశీలన నివేదికను నివాస ధ్రువీకరణగా పరిగణిస్తారని పేర్కొన్నారు.గతంలో కేటాయించిన ఓటరు గుర్తింపు కార్డు నంబరు ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాన్ని పొందవచ్చని,ఆన్‌లైన్‌లో సమర్పించే సదుపాయం కూడా ఉందని వివరించారు.ఇప్పటికే కొత్త ఓటరు నమోదుకు



ఫారం–6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదన్నారు.అందిన దరఖాస్తులను సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు పరిశీలించి,దరఖాస్తుదారుల అర్హత,సాధారణ నివాస వివరాలను ధ్రువీకరించిన అనంతరం అర్హులైన వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.అర్హత పొందిన వారికి గతంలో కేటాయించిన ఓటరు గుర్తింపు కార్డు నంబరునే తిరిగి కేటాయిస్తారని వెల్లడించారు.ఈ ప్రక్రియను నవంబర్ 21వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉన్నందున బూత్ స్థాయి అధికారులు అర్హులైన ఓటర్లను సంప్రదించి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఓటర్లు కూడా ఎలాంటి ఆలస్యం చేయకుండా తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన ఫారాలు సమర్పించాలని కోరారు.మరిన్ని వివరాలు,సహాయం కోసం సంబంధిత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ),సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించవచ్చని,లేదా 1950 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయవచ్చని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉండేలా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ కోరారు.

బాధితులకు అండగా నిలిచి పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలి

గద్వాల నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి): కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానాల్లో సమర్పించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీసు అధికారులకు సూచించారు.బాధితులకు అండగా నిలుస్తూ పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం,విశ్వాసం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేసుల విచారణలో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ,నిందితులకు శిక్ష పడేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.కోర్టులో కేసులను సమర్థవంతంగా వాదించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం



చేసుకోవాలని తెలిపారు.కోర్టు సమన్లను సకాలంలో అందజేయడంతో పాటు వాటి వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని,మూడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రొక్లమేషన్ ఆదేశాలను సైతం సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.ఫిర్యాదుదారులు, బాధితులు,సాక్షులు నిర్ణీత తేదీల్లో కోర్టుకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బంది సమన్వయంతో



పనిచేయాలని తెలిపారు.నాణ్యమైన దర్యాప్తు,పక్కా సాక్ష్యాధారాల సేకరణ,సాక్షుల హాజరు,సకాలంలో చార్జిషీట్ల దాఖలు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ద్వారా కేసుల్లో శిక్షల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు.బాధితులతో అత్యంత సున్నితంగా, గౌరవప్రదంగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు.న్యాయ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని,దర్యాప్తులో సమస్యలు లేదా జాప్యానికి కారణమయ్యే అంశాలు ఎదురైతే సంబంధిత ఎస్ఐ, ఇన్స్పెక్టర్‌ల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అవసరమైతే ఉన్నతాధికారుల స్థాయిలో తగిన సూచనలు, సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సాక్షుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు.ఎలక్ట్రానిక్ ఆధారాలతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కూడా కేసుల నిరూపణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.కేసుల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు,కోర్టు విచారణ త్వరితగతిన జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.దర్యాప్తు అధికారుల నిర్లక్ష్యం,లోపాలకు ఏమాత్రం తావులేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.కోర్టు విచారణ ప్రక్రియ వేగవంతమయ్యేలా సంబంధిత మేజిస్ట్రేట్‌లతో సమన్వయం చేసుకుంటూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు వివరించాలని సూచించారు.ప్రతి కేసులో బాధితులకు న్యాయం జరిగేలా భరోసా కల్పించడం,సాక్షులను రక్షించడం,దర్యాప్తు నుంచి న్యాయస్థానంలో విచారణ వరకు ప్రతి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ టాటా బాబుతో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడడం కాదు చేతనైతే బహిరంగ చర్చకు రండి

- రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- 3 కోట్ల నిధులతో నిర్మాణం చేసిన సిసి రోడ్, డ్రైనేజ్ లను ప్రారంభించిన మంత్రి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 07 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నాలు ఎన్ని చేసినా వెనక్కి తగ్గేది లేదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా మఖ్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 7వ వార్డులో మఖ్తల్ మండల కేంద్రం నుండి గుర్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఆ గ్రామ ప్రజలు,7వ వార్డు కాలనీ ప్రజలు గుంతల మయంగా ఉన్న రహదారిపై వెళ్లేందుకు గత కొన్ని సంవత్సరాలుగా నరకయాతన అనుభవించారు. అయితే ఏడవ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీలగౌడ్ ప్రజలు పడుతున్న ప్రధాన సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా గుర్లపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి మూడు కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిన డబుల్ లేయర్ సిసి రోడ్,డ్రైనేజీ నిర్మాణం పూర్తి కావడంతో మంత్రి వాకిటి శ్రీహరి సిసి రోడ్,డ్రైనేజీ లను ప్రారంభించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీలాగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా రహదారి సరిగ్గా లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఇచ్చినటువంటి సిసి రోడ్, డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం అభివృద్ధి పనులు చేస్తున్నానని తెలిపారు. తనను విమర్శించే వారికి ఒక్కటే సూచన చేస్తున్నానని, పని చేసే వారిని వెనక్కి నెట్టే ప్రయత్నం చేయవద్దని, వ్యక్తులను మానసికంగా వేధించవద్దని హితవు పలికారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అంతకంటే వేగంగా ముందుకు సాగుతానన్నారు. మఖ్తల్ అభివృద్ధి



విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి తేల్చిచెప్పారు. ఎవరిని అడ్డంకులు కలిగించిన ఇప్పటికే పట్టణ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.45 కోట్లు ఖర్చు చేశామని, నియోజకవర్గంలో సుమారు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు మఖ్తల్ కు 200 కోట్ల అభివృద్ధి నిధులు కూడా రాని పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుత మూడేళ్లలో ప్రజల ఆశీస్సులతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లభించిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.550 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి పేరుతో కొబ్బరికాయలు కొట్టి వెళ్లారే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే పనులు జరగ లేదని విమర్శించారు. గతంలో రాష్ట్రంలో ఎక్కడో మరుగున పడిన మఖ్తల్ నేడు తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిలర్లు పోటీపడుతున్నారని, ఇది ప్రజల్లో పెరిగిన అభివృద్ధి ఆకాంక్షకు నిదర్శనమని పేర్కొన్నారు. మఖ్తల్ నియోజకవర్గంలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే తాము చేసింది చెప్పుకునేందుకు లేక సోషల్ మీడియా వేదికగా చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని మంత్రి అన్నారు.
నియోజకవర్గంలోని సహజ వనరులను అమ్ముకుంటున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. పేదలు నిర్మించుకునే ఇళ్లు, ప్రభుత్వ అభివృద్ధి పనుల అవసరాల కోసమే ఇసుకను వినియోగిస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధుల్లోనూ సింహభాగం తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నుల రూపంలోనే సమకూరుతోందనే విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తించాలని సూచించారు. మంత్రి అనే హోదాను పక్కనపెట్టి ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. మంచి ఎక్కడ జరిగినా గుర్తించాలని, అభివృద్ధిలోని లోపాలను నిర్మాణాత్మకంగా సూచించాలే తప్ప, చెడును వెతుకుతూ అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. మన రాతలు మనమే మార్చుకోవాలని...ఖామోషీ బహుత్ ఖతర్నాక్ హై అంటూ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మఖ్తల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మీడియా వేదికగా బహిరంగ చర్చకు తాను సిద్ధమని మంత్రి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. మీరు లక్ష ప్రశ్నలు



వేసినా ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అభివృద్ధి గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ ప్రతిపక్షాల విమర్శలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.
మఖ్తల్ పట్టణంలోని ప్రతి వార్డుకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, గ్రామీణ ప్రాంతాల్లోనూ రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విమర్శలకు సమాధానం అభివృద్ధి పనులే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తన లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలోనే మఖ్తల్ ను అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించబోనని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హనుమంతు,వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీలాగౌడ్, తాసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగశివ, మైనార్టీ పెద్దలు,ఏడవ వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల వెరిఫికేషన్ పారదర్శకంగా, క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలి:అదనపు కలెక్టర్ బి.నర్సింగ రావు

- సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత,అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

గద్వాల నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ పింఛన్లు అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి,నాగర్ దొడ్డి,నెట్టెంపాడు,ధ్యాగదొడ్డి,మాన్ దొడ్డి, చిన్నిపాడు గ్రామాల్లో పర్యటించి జిల్లా స్థాయి పింఛన్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పింఛన్లకు సంబంధించిన వివరాలు,లబ్ధిదారుల అర్హతలు,క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి లబ్ధిదారుడి వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,వెరిఫికేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూడాలని,పరిశీలనలో గుర్తించిన అంశాలను నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం గ్రామాల్లో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పనులను నిర్దేశిత లక్ష్యాల ప్రకారం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని,పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ ఎల్‌నినో ప్రభావం,దాని కారణంగా వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకునే మార్పులు,వ్యవసాయ రంగంపై వాటి ప్రభావాలను వివరించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు,నీటి వినియోగం తదితర వ్యవసాయ కార్యకలాపాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.వాతావరణ మార్పుల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని,వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సలహాలు, సూచనలను పాటించాలని తెలిపారు.అనంతరం గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను పరిశీలించారు.పనుల పురోగతి,కూలీల హాజరు,పని ప్రదేశాల్లో కల్పిస్తున్న



సౌకర్యాలు,పనుల నాణ్యతను సమీక్షించారు.ఉపాధి హామీ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో చేపట్టాలని,కూలీలకు సకాలంలో పని కల్పించడంతో పాటు అవసరమైన సౌకర్యాలు అందించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహనే అసలైన ఆయుధం..!

- ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు సమర్థవంతమైన చికిత్స
- వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్



పర్వతగిరి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) : జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్వతగిరి మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్ పలు ఆరోగ్య సూచనలు చేశారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాందోళనలను తొలగించి, వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ, సరైన సమయంలో గుర్తించి తగిన వైద్యం తీసుకుంటే వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. ముఖ్యంగా పొగాకు, గుట్కా, ఖైనీ, ధూమపానం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, శారీరక శ్రమకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. శరీరంలో కనిపించే అసాధారణ గడ్డలు, దీర్ఘకాలంగా తగ్గని పుండ్లు, అసాధారణ రక్తస్రావం, మింగడంలో ఇబ్బంది, కారణం తెలియకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై ప్రత్యేక అవగాహన కలిగి ఉండటంతో పాటు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. క్యాన్సర్ వచ్చిన తర్వాత ఆందోళన చెందడం కంటే, రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా ఆరోగ్య పరీక్షల పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్‌పై పోరాటం ఒక్కరోజుతో ముగిసేది కాదని, ప్రతి ఒక్కరిలో అవగాహన పెంపొందినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని డాక్టర్ ఉదయ్ రాజ్ స్పష్టం చేశారు.

పుస్తక పఠనంతోనే జీవితంలో మార్పు

- రోజుకు కనీసం ఒక పేజీ చదివే అలవాటు చేసుకోవాలి
- ఎంపీ కడియం కావ్య
- నెల రోజుల పాటు నవచేతన పుస్తక ప్రదర్శన






హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (ప్రజా జ్యోతి): పుస్తక పఠనమే మనిషి జీవితంలో సమూల మార్పునకు దోహదపడుతుందని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఒక పేజీ అయినా చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని అశోక కాంప్లెక్స్‌లో నవచేతన (విశాలాంధ్ర) బుక్‌హౌస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించనున్న పుస్తక ప్రదర్శనను శనివారం ఎంపీ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే పుస్తకాలు చదవడం అలవాటుగా చేసుకున్నానని, పలుమార్లు నవచేతన బుక్‌హౌస్‌ను సందర్శించి పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో సాంకేతికత ద్వారా జ్ఞానాన్ని పొందుతున్నప్పటికీ, పుస్తకాలను ప్రత్యక్షంగా చదవడం వల్ల ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పూర్వీకుల జీవితాలు, అనుభవాలు, మహనీయుల ఆలోచనలు పుస్తకాల ద్వారా తెలుసుకుని వాటిని మన జీవితంలో ఆచరించవచ్చని చెప్పారు.అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ పుస్తకాలను ఎంపీ పరిశీలించారు.

పలు పుస్తకాలను స్వయంగా కొనుగోలు చేశారు. రచయిత కేశవరెడ్డి రచించిన పుస్తకాలన్నింటినీ కొనుగోలు చేయాలని తన మిత్రులకు సూచించగా వారు వాటిని కొనుగోలు చేశారు. కార్యక్రమంలో నవచేతన గవర్నింగ్ బాడీ సభ్యురాలు నేదునూరి జ్యోతి, బుక్‌హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, రచయిత ఎలుగటి తిరుపతిరెడ్డి, న్యాయవాది బండి మొగిలి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.వేణుమాధవ్, సీపీఐ జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి, ఎన్.అశోక్ స్టాలిన్, మునిగాల బిక్షపతి, మాజీ కార్పొరేటర్ మాధవి, రచయితలు విద్యాదేవి, కాసర్ల రంగారావు, పాత్రికేయులు మంచాల రాజు, ఎండీ ఉస్మాన్ పాషా, తాండూరి గోపి, కుక్కల రాజు, ఉస్నగిరి శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

- సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండా వెంకటయ్య
- గొర్రెల పెంపకందారులు మరణిస్తే రూ.10 లక్షల పరిహారం చెల్లించాలి



దేవరుప్పుల, నవంబర్ 7(ప్రజాజ్యోతి): గొల్ల కురుమల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండా వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం దేవరుప్పుల మండల పరిధిలోని కోలుకొండ, చిన్నమడూర్ గ్రామాలలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జీవన పరిస్థితులపై విస్తృత సర్వే నిర్వహించి అనంతరం మండల అధ్యక్షులు బూమాండ్ల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. అడవులు, అటవీ ప్రాంతాలలో జీవాలతో తిరుగుతున్న పెంపకందారులు పాముకాటు, తేలుకాటు, పిడుగుపాటు వంటి ప్రమాదాల బారపడి మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వారి కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతిరోజూ జీవాలతో వందల కిలోమీటర్లు నడవాల్సి రావడం వల్ల తీవ్రమైన మోకాళ్ల నొప్పులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గొల్లకురుమలందరికీ నెలకు రూ.5 వేల పింఛను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేసి,జీవాల రోగాల నివారణకు ఉచితంగా టీకాలు, మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. గొల్లకురుమల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీగరి యాదగిరి, సొసైటీ అధ్యక్షులు నాయిని యాదగిరి, ఉపాధ్యక్షులు వాసర్ల మల్లయ్య, నాయకులు జుకంటి కుమార్, బూమాండ్ల ఐలయ్య, పుల్లి ఎల్లయ్య, కన్నెవేణి చిన్నస్వామి, కన్నెవేణి పెద్ద నర్సయ్య, ధ్యావర దశరథ, కాంక్కల అశోక్, వాసర్ల ఆంజనేయులు, వల్లపు యాకయ్య, బూమాండ్ల పరశురాములు, వాసర్ల నరయ్య, కేమీడి యాదగిరి,జిట్టే శ్రీశైలం,వాసర్ల యాదయ్య,కేమీడి పెద్ద యాదయ్య,వాసర్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలకు చెకుముకి వేదిక కావాలి!

- ప్రశ్నించే తత్వం, పరిశోధనా దృక్పథంతోనే సమాజ ప్రగతి సాధ్యం
- చెకుముకి సైన్స్ సంబరాలు
- 2026 గోడపత్రిక ఆవిష్కరణ
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్



పర్వతగిరి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, చిన్ననాటి నుంచే ప్రశ్నించే తత్వం, హేతుబద్ధ ఆలోచన, పరిశోధనా ఆసక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో దోహదపడతాయని పర్వతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాలు--2026 గోడపత్రికను శనివారం పాఠశాలలో ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తున్న మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావాలను తొలగించి ప్రజల్లో శాస్త్రీయ చైతన్యాన్ని నింపేందుకు జన విజ్ఞాన వేదిక గత 38 సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని అంశాలను చదవడానికే పరిమితం కాకుండా ప్రతి విషయాన్ని ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలతో విశ్లేషించాలని, పరిశీలన, ప్రయోగం, పరిశోధనల ద్వారా వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకొని రేపటి సమాజానికి మార్గదర్శకులుగా, భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బైరి తిరుపతి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విజ్ఞాన వికాసానికి, సృజనాత్మకతకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఒక చక్కని వేదికగా నిలుస్తోందన్నారు. సైన్స్‌ను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా ప్రయోగాలు, పరిశీలనలు, అనుభవాలు, నూతన ఆవిష్కరణల ద్వారా అభ్యసించాలని తెలిపారు. మూఢనమ్మకాలను వీడి ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించే వైఖరిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిలో పరిశోధనా జిజ్ఞాసను పెంపొందించడమే చెకుముకి సైన్స్ సంబరాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నాలుగు దశలుగా కొనసాగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 12వ తేదీన పాఠశాల స్థాయి, 21వ తేదీన మండల స్థాయి పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 8, 9, 10వ తరగతులు చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులందరూ ఈ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. పరీక్షల విజయవంతమైన నిర్వహణకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ బైరి తిరుపతి, మనోహర్, శ్రీధర్, అశోక్, ప్రతిభ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు, ఇటుక బట్టీల మాఫియా..

- పర్యావరణానికి పొగచూరి!
- జనగామ జిల్లాలో యథేచ్ఛగా బట్టీల వ్యాపారం..
- ప్రభుత్వ ఆదాయానికి గండి?
- 300 బొగ్గుబట్టీలు.. 400కు పైగా ఇటుక బట్టీలు ఉన్నట్లు అంచనా
- అక్రమ కలప, మట్టి తవ్వకాలపై తీవ్ర ఆరోపణలు
- రాజకీయ అండదండలతో అధికారుల పర్యవేక్షణకు దూరంగా నిర్వహణ?

దేవరుప్పుల, నవంబర్ 7(ప్రజాజ్యోతి): జిల్లాలో బొగ్గు, ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరిస్తోంది. ఒకవైపు వ్యాపారులు లక్షల రూపాయల ఆదాయం ఆర్జిస్తుంటే.. మరోవైపు పర్యావరణం మాత్రం కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. నిబంధనలు పాటిస్తున్నారా? అనుమతులు తీసుకున్నారా? ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం అందుతోందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. సుమారు 300 బొగ్గుబట్టీలు, 400కు పైగా ఇటుక బట్టీలు ఉన్నట్లు అంచనా ఉండగా, వీటిలో కొన్ని అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పల్లెలు : బొగ్గుబట్టీలు, ఇటుక బట్టీల నుంచి వెలువడే పొగ గ్రామీణ ప్రాంతాల వాతావరణాన్ని కలుషితం చేస్తోంది. పచ్చని చెట్లను నరికి కలపను బొగ్గుగా మారుస్తున్నారనే ఆరోపణలు పర్యావరణ ప్రేమికులను కలవరపెడుతున్నాయి. బట్టీలకు అవసరమైన ఇంధనం కోసం అటవీ, ప్రభుత్వ భూముల్లోని చెట్లను అక్రమంగా నరికివేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే నిజమైతే పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా భవిష్యత్తు తరాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

ఒక అనుమతి.. నాలుగైదు బట్టీలు? : బట్టీ నిర్వహించాలంటే సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి. గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సంస్థల అనుమతులు, భూమి వినియోగానికి సంబంధించిన పత్రాలు, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీ పరిధిలోనూ సంబంధిత అనుమతులు పొందాలి. అయితే కొందరు ఒక బట్టీకి అనుమతి తీసుకుని అదే అనుమతితో నాలుగైదు బట్టీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని నిబంధనలను పక్కనపెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిపై అధికారులు సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు బయటపడతాయి.

మట్టి ఎక్కడి నుంచి వస్తోంది? : ఇటుక బట్టీల నిర్వహణలో మరో కీలక అంశం మట్టి తవ్వకాలు. వందలాది బట్టీలకు అవసరమైన మట్టి ఎక్కడి నుంచి వస్తోంది? అనుమతులు తీసుకుని తవ్వుతున్నారా? లేక ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, వ్యవసాయ భూముల నుంచి అక్రమంగా తరలిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాత్రివేళల్లో భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతించిన పరిమాణానికి మించి తవ్వకాలు జరుగుతున్నాయా? మట్టి రవాణాకు సరైన పత్రాలు ఉన్నాయా? అనే అంశాలపై మైనింగ్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

బట్టీల లాభాలు వ్యాపారులకు.. రోడ్ల మరమ్మతులు ప్రజలకు! : బొగ్గు, ఇటుక బట్టీలకు ముడిసరుకు తరలించేందుకు నిత్యం భారీ ట్రాక్టర్లు, లారీలు, డీసీఎంలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో గ్రామీణ రహదారులు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారుల మరమ్మతులకు గ్రామపంచాయతీలు నిధులు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వ్యాపారాల వల్ల లాభాలు పొందేది కొందరైతే.. వాటి దుష్పరిణామాలను భరించేది మాత్రం గ్రామీణ ప్రజలేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? : జిల్లాలో వందల సంఖ్యలో బట్టీలు కొనసాగుతున్నప్పటికీ వాటిపై నిరంతర పర్యవేక్షణ ఉందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు, కాలుష్య నియంత్రణ ప్రమాణాలు, కలప వినియోగం, మట్టి తవ్వకాలు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. సూర్యాపేట, మధిరాల మండలాల్లోని యర్కారం, ఎండ్లపల్లి, హనుమ తండా, రామారం, కాసరాబాదు, తాళ్లకంపాడు తదితర ప్రాంతాల్లో బట్టీల నిర్వహణపై క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

ఇప్పటికైనా కొరడా ఝళిపించాలి! :

జిల్లావ్యాప్తంగా బొగ్గు, ఇటుక బట్టీలపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రతి బట్టీకి సంబంధించిన అనుమతులను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ, రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, స్థానిక సంస్థల అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ కలప వినియోగం, మట్టి తవ్వకాలు, కాలుష్య నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాజకీయ పలుకుబడి ఎంతటిదైనా చట్టానికి అతీతం కాదని, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యంగా జిల్లా యంత్రాంగం వ్యవహరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

- ఓటరు జాబితాలో పేరు నమోదుకు నవంబర్ 21 వరకు అవకాశం - జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (ప్రజా జ్యోతి) : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు నవంబరు 21వ తేదీలోగా వాటిని అందజేయవచ్చని వెల్లడించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. వరంగల్ కలెక్టరేట్ నుంచి హనుమకొండ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, ద్వంద్వ ఓటు తదితర కారణాలతో ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ఒక్కరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.

బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి విచారణ చేపట్టి, ఫారాలు అందని అర్హులను గుర్తించి తిరిగి అందజేయాలని సూచించారు. ఫోన్ నంబర్లు, ఈ-మెయిల్ అనుసంధానమైన ఓటర్లకు వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా కూడా ఫారాలు అందుబాటులో ఉంచాలన్నారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద్వ ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రదర్శించాలని, పేర్లు తొలగించడానికి గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. ఈ జాబితాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలన్నారు.

ఓటర్లు పాత ఎపిక్ నంబరు ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. చిరునామా మారిన వారు కొత్త చిరునామాకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలని సూచించారు. అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హుల పేర్లను తుది జాబితాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో లక్షా 16 వేల 97 మంది గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, ద్వంద్వ ఓటర్లుగా గుర్తించినట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ సత్యశారద వివరించారు. ఈ అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎన్.రవి, పరకాల ఆర్డీవో డీఎస్.వెంకన్న, హనుమకొండ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎన్నికల విభాగం డీటీ విఠలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





రాయపర్తి, నవంబర్ 7 ప్రజా జ్యోతి : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శనివారం పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ తండ్రి చెదల భిక్షపతి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా జింకురాం తండా గ్రామ సర్పంచ్ సునీత శ్రీను నాయక్ వదిన కవిత ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యంకల్పించారు. తిరుమాలయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రబోయిన ముత్తయ్య మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆర్థిక సహాయం అందించి, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, కార్యకర్తలు బాధిత కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాలప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దరావత్ తండాలో జన సురక్ష శిబిరం



దేవరుప్పుల, నవంబర్ 7(ప్రజాజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీమా పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సింగరాజుపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది అన్నారు. శనివారం దరావత్ తండా గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు, సింగరాజుపల్లి శాఖ ఆధ్వర్యంలో జన సురక్ష శిబిరం నిర్వహించారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా, సురక్ష బీమా, అటల్ పింఛను పథకాల గురించి అవగాహన కల్పించారు.నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలతో రెండు లక్షల జీవిత బీమా, ఇరవై రూపాయలతో రెండు లక్షల ప్రమాద బీమా పొందవచ్చని వివరించగా గ్రామస్తులు ఈ పథకాలలో నమోదు చేసుకున్నారు. అంతర్జాతీయ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చరవాణిల ద్వారా జరిగే నగదు లావాదేవీల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శ్రీనివాస్ సిఎఫ్ఎల్ స్వాతి వివోఏ మూడ దేవేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ లలిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యార్థుల ప్రతిభకు సీపీ ప్రోత్సాహం

- విద్యార్థులు తయారు చేసిన హ్యాండ్‌మేడ్ వస్తువుల కొనుగోలు, స్వీట్లు పంపిణీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (ప్రజా జ్యోతి) : ప్రత్యేక విద్యార్థుల్లోని సృజనాత్మకత, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ముందుకొచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన ప్రత్యేక విద్యార్థులు పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను శనివారం ఆమె సందర్శించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన హ్యాండ్‌మేడ్ వస్తువులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అభినందించిన సీపీ.. ఇలాంటి ప్రోత్సాహం వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. వారితో ఆప్యాయంగా ముచ్చటించి, వారి సృజనాత్మకతను అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రాయల ప్రభాకర్‌రావు, సురేష్, ఆర్ఐలు సర్జన్‌రాజ్, సతీష్, శ్రీధర్, మల్లికాంబ మనోవికాస కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కల్యాణ్, కేంద్రం సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ

- మందుల నిల్వలు, రికార్డుల పరిశీలన
- హెచ్‌పీవీ టీకా లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (ప్రజా జ్యోతి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య యూపీహెచ్‌సీ పెద్దమ్మగడ్డను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఫార్మసీ స్టోర్, మందుల నిల్వలు, వాటి పంపిణీ వివరాలు, వివిధ రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, అర్హులైన బాలికలకు టీకాపై అవగాహన కల్పించి లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, లబ్ధిదారుల హాజరు, టీకాల పంపిణీ వివరాలను తనిఖీ చేశారు.

అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించి, బాధితులకు తగిన చికిత్స అందించాలని సూచించారు.

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ నివారణకు ముందస్తు గుర్తింపు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కీలకమని డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. పొగాకు వినియోగం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటంతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.



ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతుల పేరిట యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు

నల్లగొండ, నవంబర్ 7(ప్రజా జ్యోతి ప్రతినిధి):
నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం రెండు వేర్వేరు ప్రమాదాల నుంచి క్షేమంగా బయటపడిన నేపథ్యంలో ఆయన, ఆయన సతీమణి పుష్పల పేరిట యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నకిరేకల్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పోరండ్ల శివ హర్షిత శనివారం స్వామివారికి పూజలు చేయించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. నలుగురికి తీవ్ర గాయాలు

నల్లగొండ నవంబర్: 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
కట్టంగూరు మండలం పైటిపాముల గ్రామ శివారులో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ వైపు వెళ్తున్న



రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ముందు వెళ్తున్న కారు డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసం కాగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 07, (ప్రజా జ్యోతి) :



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో దీపావళికి విశిష్టమైన స్థానం ఉందని, దీపాల వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆశలు, ఆనందాలు నింపాలని అన్నారు. ప్రజలందరూ సత్ప్రవర్తన, మానవతా విలువలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ దీపావళి దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరూఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.

దీపావళి పూజలు ఎప్పుడు చేయాలి? బ్రాహ్మణ సంఘం కీలక ప్రకటన!

దీపావళి పర్వదిన పూజలపై బ్రాహ్మణ సంఘం నిర్ణయం


నల్లగొండ, నవంబర్ 7: (ప్రజా జ్యోతి ప్రతినిధి):
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పూజలు, వ్రతాలు నిర్వహించాల్సిన సమయాలను శాలిగౌరారం మండల కేంద్రంలోని బ్రాహ్మణ సంఘం సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు పండితులు, అర్చకులు, పురోహితులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ నెల 8వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి



ఉదయం 6 గంటలలోపు మంగళహారతులు నిర్వహించడం శుభప్రదమని తెలిపారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి వరకు ధనలక్ష్మీ పూజలు నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. నవంబర్ 9వ తేదీ సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు కేదారేశ్వర గౌరీ వ్రతాలు, దీపావళి నోములు నిర్వహించుకోవచ్చని వెల్లడించారు. విశాఖ కార్తె ఉన్న కారణంగా నూతన వ్రతాలు, కొత్త నోములు ప్రారంభించడానికి అనుకూల సమయం కాదని, కొత్తల్లుడు కూడా ఇంటికి రావడానికి ఇది సరైన సమయం కాదని ముఖ్య గమనికగా సూచించారు. ఈ నిర్ణయంలో రామడుగు వెంకటరామ శర్మ (శాలిగౌరారం), వావిలాల రామలింగయ్య శర్మ (వల్లాల), మాదారం పులి రామకృష్ణ శర్మ, చిత్తలూరు కొండగడప వెంకటేశ్వర శర్మ, గురజాల కొడవగంటి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, కొత్తపల్లి లక్ష్మీనరసయ్య శర్మ, రామాంజపురం వెంకటేశ్వర శర్మ (అమ్మనబోలు), ఇటుకులపాడు వావిలాల లక్ష్మీప్రసాద్ శర్మ, వావిలాల వేణునాథ శర్మ తదితర అర్చకులు, పురోహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, గౌరీశ్వరుల అనుగ్రహంతో సర్వేజనా సుఖినోభవంతు, సమస్త సన్మంగళాని భవంతు అని ఆకాంక్షించారు.

దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్

నల్లగొండ నవంబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ రాష్ట్ర ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలిగించాలని అన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని, సుఖశాంతులు, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి క్రీడల వైపు అడుగులు వేయాలి

విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంచడమే లక్ష్యం
కలెక్టర్, ఎస్పీ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్
జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి క్రీడలు కీలకం
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

నల్గొండ, నవంబర్ 7 (ప్రజాజ్యోతి):
నేటి విద్యార్థులు సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. పిల్లల్లో ఆరోగ్యకరమైన ఆలోచనలు, క్రీడాస్ఫూర్తిని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.శనివారం నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో కలెక్టర్ ఎలెవన్, ఎస్పీ ఎలెవన్ జట్ల మధ్య నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. 12 ఓవర్ల మ్యాచ్‌లో ఎస్పీ జట్టు 118 పరుగుల తో విజయం సాధించగా, కలెక్టర్ జట్టు 107 పరుగులతో రన్నరప్‌గా నిలిచింది. విజేత



జట్టుకు జిల్లా కలెక్టర్ ట్రోఫీ అందజేశారు. బెస్ట్ బౌలర్‌గా ఇరుగు రవి, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా శ్రీరామ్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా హరిబాబు ట్రోఫీలు అందుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా 10 నుంచి 18 సంవత్సరాల వయస్సు పిల్లలు సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు అలవాటు పడకుండా క్రీడల వైపు మళ్లాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెరుగుతాయని, అధికారులకు కూడా ఇలాంటి పోటీలు మంచి అవకాశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక కార్పొరేటర్ అల్లి సుభాష్‌లు ఎస్‌బీఐ సీఎస్ఆర్ నిధులు రూ.1.80 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ ఎస్పీ రమేష్, స్థానిక కార్పొరేటర్ సుభాష్, ఎస్‌బీఐ రీజినల్





మేనేజర్ పద్మ బాబుగౌడ్, చీఫ్ మేనేజర్ శ్రీరాములు, ఎస్‌బీఐ కలెక్టరేట్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. సౌమిత, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, కామెంటేటర్ గిరిబాబు, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కె.ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో ఎన్.సి.సి క్యాడెట్స్ ఎంపిక

కోదాడ టౌన్, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని కె. ఆర్.ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు ఇటీవల 2026–27 విద్యా సంవత్సరంకు ఎన్. సి.సి



యూనిట్ మంజూరైనది .ఈ క్రమంలో ఈ రోజు (7/11/2026) న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసారాణి ఆధ్వర్యంలో ఎన్.సి.సి విద్యార్థుల సెలక్షన్ జరిగింది ఈ కార్యక్రమానికి నల్గొండ నుండి సుబేదార్ మేజర్ హానరీ లెఫ్ట్ నెంట్ మాధవరావు బృందం సుబేదార్ రాజన్ సింగ్ పవర్, హవల్ దార్ డి. రాము హాజరై విద్యార్థులకు దేహధారుడ్య పరీక్షలు నిర్వహించారు.నలగొండ 31(t) బెటాలియన్ కింద ఈ ఎన్.సి. సి యూనిట్ పనిచేస్తుందని తెలిపారు. ఎన్.సి .సి కి మొత్తంగా104 మంది విద్యార్థులకు అవకాశం ఉంటుందని అందులో ఈ విద్యాసంవత్సరం 35 మంది మొదటి సంవత్సరం విద్యార్థు లను ఎంపిక చేశారు. విద్యార్థినులకు 33% రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ఎన్ .సి .సి లో ప్రవేశం కోసం విద్యార్థులకు ఈరోజు ఎంపిక ప్రక్రియలోభాగంగా 1.2



కిలోమీటర్ల పరుగు పందెం,ఇతర శారీరక ధారుడ్య పరీక్షలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు.నల్గొండ బెటాలియన్ లెఫ్ట్ నెంట్,కళాశాల ఎన్.సి. సి ఆఫీసర్ టి.రాజు విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో కృషిచేశారు.ఈ కార్యక్రమానికి ఎన్.సి.సి' సి 'సర్టిఫికెట్ విద్యార్థి జి. ఉదయ్ హాజరై సహకారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. చందా అప్పారావు కళాశాల ఫిజికల్ డైరక్టర్ ఫ్రాన్సిస్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

పీఏ పల్లి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం..
మహిళా సమాఖ్య భవనాల ప్రారంభం, గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ

దేవరకొండ, నవంబర్ 07, (ప్రజా జ్యోతి) :
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం పీఏ పల్లి



మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభించడంతో పాటు నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు భూమిపూజ చేసి శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి అక్కడిక క్కడే అధికారులతో మాట్లాడారు. మండలంలోని అంగడిపేట గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం రాంపురం గ్రామంలోని నేనావత్ తండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి భూ సమస్యలను తెలుసుకొని, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పిల్లిగుండ్ల తండాలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.13 లక్షల నిధుల మంజూరు విషయమై జిల్లా కలెక్టర్‌తో ప్రజల సమక్షంలోనే ఫోన్‌లో మాట్లాడారు. పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని ఇతర సమస్యలను తెలుసుకొని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో మాట్లాడారు.మాదారిగూడెం గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. రంగారెడ్డి గూడెం గేటు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడి బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని డీఎం హామీ ఇచ్చారు. అనంతరం పిల్లిగుండ్ల తండాలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి





భూమిపూజ, శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, రైతుల సమస్యల పరిష్కారం, పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చే సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేర్మటి సతీష్ రెడ్డి, ఏవీ రెడ్డి, కుక్కల గోవర్ధన్ రెడ్డి, వీరబోయిన ఎల్లయ్య యాదవ్, మద్దిమడుగు రామస్వామి, తేరా సత్యం రెడ్డి, వంగాల ప్రతాపరెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, బోడ్య నాయక్, తూటిపల్లి నగేష్, మావిల్ల లక్ష్మీనారాయణ, రామావత్ చిరంజీవి, నేనావత్ అనిత లక్ష్మణ్, ఇస్లావత్ బుజ్జి నాగు నాయక్, రాగం అంజయ్య, రామావత్ నారాయణ, మండల సర్పంచులు, ఉపసర్పంచులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోదావరి–కృష్ణా నదుల అనుసంధానమే నల్గొండ నీటి సమస్యలకు పరిష్కారం

దేవరకొండ, నవంబర్ 07, (ప్రజా జ్యోతి) :
గోదావరి–కృష్ణా నదుల అనుసంధానమే ఉమ్మడి నల్గొండ జిల్లా



నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఏదులకే రెండు టీఎంసీల నీటిని తీసుకురాలేని పరిస్థితుల్లో అక్కడి నుంచి డిండికి నీళ్లు ఎలా తెస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. శనివారం డిండి రిజర్వాయర్ వద్ద నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆమె మాట్లాడుతూ.. కాళేశ్వరం అదనపు టీఎంసీ నీటిని బస్వాపూర్ రిజర్వాయర్ మీదుగా డిండి ఎత్తిపోతల పథకానికి తరలించడమే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. బస్వాపూర్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను వినియోగించుకోవాలని సూచించారు. ఏదుల నుంచి డిండికి నీళ్లు తెస్తామంటూ రెండు జిల్లాల ప్రజల మధ్య ప్రభుత్వం వివాదాలు సృష్టిస్తోందని విమర్శించారు.



రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను ముందుగా పూర్తి చేయాలని, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చిన్న రిజర్వాయర్లు నిర్మించాలని అన్నారు. పంటలు వేయని రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేసుగుర్రంలా పాలన సాగిస్తారని భావిస్తే కీలుగుర్రంగా మారిపోయారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా మిగిలిపోయిందని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ పరిష్కారాలు చూపిస్తున్న తెలంగాణ రక్షణ సేనకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మద్దతు ఇవ్వాలని కవిత కోరారు.

రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి

చిట్యాల నవంబర్ 7 ప్రజా జ్యోతి :
అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేయస్) 36 వ మహాసభల సందర్భంగా ఈ నెల 15 న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే రైతు బహిరంగ సభను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో శనివారం నాడు జరిగిన రైతు సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అఖిల



భారత మహాసభల సందర్భంగా ఈ నెల 14 న జరిగే అగ్రి షో లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరు కానున్నట్లు తెలిపారు.రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ నల్లగొండ లో చారిత్రక సభలు విజయవంతం చేయాలని కోరారు.జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి శంకరయ్య, చింతపల్లి బయ్యన్న, కుమ్మరి శంకర్,చెర్కు పెద్దులు, కత్తుల లింగస్వామి,యస్ ఆర్ వెంకటేశ్వర్లు, అరూరి శ్రీను,ఆమనగంటి ఐలయ్య,చిలుముల రామస్వామి, మురారి మోహన్, పాముల గుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

నల్లగొండ నవంబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ రాష్ట్ర ప్రజలకు, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని నల్లగాటి ప్రసన్న రాజ్ ఆకాంక్షించారు.



చండూరులో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయ విగ్రహాల ఊరేగింపు

నల్లగొండ: నవంబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
చండూరు మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి



దేవాలయంలో ప్రతిష్ఠించేందుకు తీసుకొచ్చిన అయ్యప్ప స్వామి, గణపతి, కుమారస్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభానికి శనివారం ఘన స్వాగతం పలికారు. వేలాది మంది అయ్యప్ప భక్తుల మధ్య భజనలు, తాళాల నడుమ స్వామి శరణుఘోషతో విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో చండూరు పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సబ్ జూనియర్ బాలుర కబడ్డీ శిక్షణ శిబిరం కొనసాగింపు



ముప్కాల్, ప్రజాజోతి నవంబర్ 7 ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవ్ ఇండోర్ స్టేడియంలో అండర్-16 సబ్ జూనియర్ బాలుర జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక అనంతరం శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈ శిక్షణ శిబిరాన్ని బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎన్. సంతోష్ కుమార్ పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు ఎంపికల్లో ఉత్సాహంగా పాల్గొనగా, వారి ప్రతిభను పరిశీలించిన ఎంపిక కమిటీ 25 మందితో కూడిన ప్రాబబుల్స్ జట్టును ఎంపిక చేసింది. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ నెల 11వ తేదీ వరకు శిక్షణ శిబిరం కొనసాగనుంది. శిక్షణ అనంతరం క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా తుది జట్టును ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తుది జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న 36వ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. క్రీడాకారుల రవాణా ఖర్చుల నిమిత్తం బీజేవైఎం నాయకులు ఎన్. సంతోష్ కుమార్ తనవంతు సహాయంగా రూ.3,000 ఆర్థికసాయం అందించారు.

క్యాసం పల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు మార్కింగ్

♦ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం

♦ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న నూతన పాలకవర్గం





కామారెడ్డి రూరల్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ముగ్గు మార్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల స్థలాలను పరిశీలించి, నిర్మాణాలకు అనుగుణంగా ముగ్గు మార్కింగ్ వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ పాల్గొని ఇళ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణాలను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా గ్రామ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమవుతుండటంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో కోతుల బెడద.. అడవులు తగ్గడమే కారణమా?

♦ మనుషుల తప్పిదాలే వన్యప్రాణులకు శాపం - ఆలోచించాల్సిన సమయం ఆసన్నం





కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 07 : గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి ప్రవేశిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, పండ్లు, కూరగాయల తోటలను ధ్వంసం చేయడం, రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే కోతులు అడవులను వదిలి గ్రామాల బాట పట్టడానికి ప్రధాన కారణం ఏమిటి? ఒకసారి ఆలోచిస్తే సమాధానం మనుషుల దగ్గరే కనిపిస్తుంది. అభివృద్ధి పేరుతో అడవులను నరికివేయడం, చెట్లను తొలగించడం, అటవీ ప్రాంతాలను క్రమంగా తగ్గించడం వల్ల వన్యప్రాణుల సహజ ఆవాసాలు కనుమరుగవుతున్నాయి. అడవుల్లో ఆహారం, నీరు, ఆశ్రయం లభించకపోవడంతో కోతులు జనావాసాల వైపు వస్తున్నాయి.ఒకప్పుడు అడవుల్లో స్వేచ్ఛగా జీవించిన కోతులు నేడు గ్రామాల్లో ఆహారం కోసం వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. మనుషులు తమ అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేస్తూ, ఇప్పుడు వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తున్నాయని వాటిని నిందించడం ఎంతవరకు సమంజసం?

తప్పు కోతులదా.. మనుషులదా?

ప్రకృతిలో ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. అడవులు వాటి నివాసాలు. వాటి ఆవాసాలను మనమే క్రమంగా తగ్గిస్తూ, వాటి మనుగడకు ఆటంకం కలిగిస్తున్నాం. అందుకే కోతుల సమస్యను కేవలం వన్యప్రాణుల ఇబ్బందిగా కాకుండా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న సంకేతంగా గుర్తించాలి.ఇప్పటికైనా అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలి, చెట్ల నరికివేతను అరికట్టాలి. కోతులకు ఆహారం వేయకుండా, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. అటవీ శాఖ అధికారులు కూడా కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి.అడవులను కాపాడితేనే వన్యప్రాణులు అడవుల్లో ఉంటాయి. ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత. కోతుల బెదదకు పరిష్కారం వాటిని నిందించడం కాదు.. వాటి ఆవాసాలను కాపాడటం!

రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిన నిజామాబాద్ జట్టులో ప్రాతినిధ్యం

వహించి స్వర్ణపతకం సాధించిన సత్యశోధక్ విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి

♦ హర్షం వ్యక్తం చేసిన సత్యశోధకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్: నర్సయ్య



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోకి చెందిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నవంబర్ 04 నుంచి 06 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణం (గర్ల్స్ ఎడ్యుకేషనల్ హబ్)లో తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి జట్టు విజయంలో భాగస్వామిగాహస్వోర్ణపతకం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన నిజామాబాద్ జిల్లా జట్టుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిచేటి చందన రవీందర్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేత జట్టులో భాగస్వామిగా నిలిచిన స్నితికా రెడ్డిని పలువురు క్రీడాభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డిని శనివారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొని స్నితికా రెడ్డిని అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మధ్య పండుగ సంబరాలు



మునిపల్లి నవంబర్ 07(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని పెద్దచెల్మెడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు చేరుకున్న నాయకులు వారితో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ ఏఎంసీ చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునిపల్లి మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి పటేల్, పెద్దచెల్మెడ గ్రామ సర్పంచ్ రాధాబాయి జోషి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో అంజయ్య, ఏఈ హిమాన్ను, పంచాయతీ కార్యదర్శి వాణి, ఉపసర్పంచ్ ఇబ్రహీం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పండుగలు ప్రజల జీవితాల్లో సంతోషం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం వల్ల ఆత్మీయత, సోదరభావం, సామాజిక ఐక్యత మరింత బలపడతాయని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి నాయకులు దీపావళి వేడుకల్లో పాల్గొనడంతో పెద్దచెల్మెడ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

♦ శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకం



జహీరాబాద్, నవంబర్ 07(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి క్షేత్రంలోని శ్రీ శని ఘాట్ శని త్రయోదశి సందర్భంగా శనివారం శ్రీ శనీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, తైలాభి షేకం నిర్వ హించారు. వేదమంత్రాల నడుమ స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించు కున్నారు. ఆశ్రమ పీఠాధిపతి అవదూత గిరి మహారాజ్ విచ్చేసిన భక్తులకు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంత రావు పాటిల్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి ,కాంట్రాక్టర్ రాజు పటేల్ (గాణగాపూర్), కర్ణాటక రాష్ట్రంలోని గాణగా పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సిద్దు, దత్తు సంతోష్, శంకర్ రాములు వెంకట్ రెడ్డి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

టైర్ల పరిశ్రమల ఇష్టారాజ్యం.. అధికారుల పర్యవేక్షణ ఏది?

♦ భద్రతా ప్రమాణాలు గాలికి.. ఓవర్‌లోడ్‌తో రోడ్లపై పాత టైర్ల లారీలు!

♦ దుర్వాసనతో గ్రామస్తులకు నరకయాతన..

♦ తాగునీరు, సాగునీరు, రహదారులకూ తప్పని ఇబ్బందులు!

♦ పొల్యూషన్ అధికారుల తనిఖీలు ఏవి? - ప్రజల సమస్యలు పట్టించుకునే వారేరి?



కొండాపూర్ ప్రజా జ్యోతి మండలంలోని ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామాల సమీపంలో కొనసాగుతున్న రీసైక్లింగ్ టైర్ల పరిశ్రమల నిర్వహణ తీరుపై గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పరిశ్రమల నుంచి వెలువడుతున్న దుర్వాసన, కాలుష్య సమస్యలతో పాటు పరిశ్రమలకు పాత టైర్లను తరలిస్తున్న భారీ లారీల రాకపోకలు గ్రామీణ రహదారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తాగునీరు, సాగునీటిపై కాలుష్య ప్రభావం ఉంటుందనే ఆందోళన!

టైర్ల పరిశ్రమల నిర్వహణ వల్ల వెలువడే పొగ, దుర్వాసనతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు, కాలుష్య కారకాలు భూగర్భ జలాలు, వ్యవసాయ భూములపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరుతున్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్న తాగునీటి వనరులు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సాగునీటి వనరులు, వ్యవసాయ భూముల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దుర్వాసన కారణంగా ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతోందని, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారీ లారీలతో గ్రామీణ రహదారులు ధ్వంసమయ్యే ప్రమాదం!

పరిశ్రమలకు నిత్యం పాత టైర్లను తరలించే భారీ లారీల రాకపోకలతో గ్రామీణ రహదారులపై ఒత్తిడి పెరుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే గ్రామాలకు వెళ్లే రహదారులపై ప్రజలు, రైతులు, విద్యార్థులు నిత్యం ప్రయాణిస్తుండగా, అధిక లోడుతో వెళ్లే భారీ వాహనాలు రహదారుల భద్రతకు ముప్పుగా మారుతున్నాయని అంటున్నారు. రోడ్లు దెబ్బతింటే గ్రామ ప్రజల రాకపోకలతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించుకోవడంలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల లాభాల కోసం గ్రామ ప్రజలు రహదారుల సమస్యలను, కాలుష్య ఇబ్బందులను భరించాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోందని ప్రశ్నిస్తున్నారు.

వార్తలు వచ్చినా అధికారుల్లో చలనం ఏది?

టైర్ల పరిశ్రమల వల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న దుర్వాసన, కాలుష్య సమస్యలపై గతంలోనూ పలు వార్తా కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో స్పందించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పొల్యూషన్ నియంత్రణ అధికారులు పరిశ్రమలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి కాలుష్య నియంత్రణ పరికరాలు పనిచేస్తున్నాయా? అనుమతుల ప్రకారం పరిశ్రమలు నడుస్తున్నాయా? వ్యర్థాల నిర్వహణ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. అదేవిధంగా పోలీసులు, రవాణా శాఖ అధికారులు అధిక లోడుతో ప్రయాణించే లారీలను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామీణ రహదారులపై భారీ వాహనాల రాకపోకలను నియంత్రించడంతో పాటు పాఠశాల విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామాల సమీపంలోని టైర్ల పరిశ్రమలపై సమగ్ర విచారణ చేపట్టాలి. ప్రజలకు తాగునీరు, సాగునీరు, స్వచ్ఛమైన గాలి, సురక్షితమైన రహదారులు అందేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల యాజమాన్యాలు నిబంధనలు పాటించేలా కఠినమైన పర్యవేక్షణ ఉండాలి. పరిశ్రమల అభివృద్ధి పేరుతో గ్రామ ప్రజల ఆరోగ్యం, జీవనాధారం, ప్రాణ భద్రతను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలని ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.



జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

● కలెక్టర్ ప్రతిమా సింగ్



నవంబర్ 6 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి: జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు తావులేకుండా చూసుకోవాలని తెలిపారు. దీపావళి పర్వదినం జిల్లా ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలి

● జిల్లాలో కొనుకోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చెయ్యాలి

● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య



నవంబర్ 7 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :మెదక్ జిల్లాలోనీ ఒకే మండలం మనోహరాబాద్ మండలంలో ని కరువు మండలంగా ప్రకటిస్తూ మిగతా మండలాలు కరువు లేదనడం ప్రభుత్వనికి తాగదని సిపిఎం రాష్ట్ర పార్టీ సభ్యులు ఎం. అడివయ్య అన్నారు. శనివారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో సిపిఎం మెదక్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 21మండలాలు ఉన్నాయని పూర్తిగా వర్షాలు లేక పంటపొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేయకుండా ఓకే మండలం కరువు మండలంగా ప్రకటించడం సిగ్గుచ్చేట్టన్నారు. వెంటనే ప్రభుత్వం 21 మండలాలను కరువుగా ప్రకటిస్తూ ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలు లేకున్నా పంటలు ఇబ్బందులలో ఉన్న కోతలు కోసిన వరి ధాన్యం కోనేనాధుడు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అడపాదడపా జిల్లాలో అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి చేతులు దులుపున్నారని మండిపడరు. జిల్లాలో అవసరమానైనా కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం మెదక్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న రైతులతో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం, బాలమణి, కె. మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, భాగయ్య, డి. మల్లేశం పాల్గొన్నారు.

శని త్రయోదశి సందర్భంగా వెల్మకన్న శనీశ్వర ఆలయంలో చంద్రం కృష్ణ గౌడ్ దంపతుల ప్రత్యేక పూజలు

కౌడిపల్లి ప్రజా జ్యోతి 07:- కౌడిపల్లి మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ శనీశ్వర ఆలయంలో శనివారం శని త్రయోదశి పర్వదినాన్నిబి పురస్కరించుకొని జిల్లా సర్పంచుల ఫోరం ఉ పాధ్యక్షుడు, కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు తైలాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి ఉమా శర్మ వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించి, చంద్రం కృష్ణ గౌడ్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగుల భూమయ్య పటేల్ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని త్రయోదశి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

● ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కొండపాక, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): కొండపాక మండల పరిధిలోని దర్గా, రాంపల్లి, గిరాయిపల్లి, రవీంద్రనగర్ గ్రామాల్లో ఖరీఫ్ 2026-27 వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంచాల కనకరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, బి గ్రేడ్‌కు రూ.2,441 మద్దతు ధర ప్రకటించిందని, ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని, టోకెన్ల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బట్టా పరశురాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నరేందర్, వాసరి లింగారావు, గజవెల్లి సుదర్శన్, సర్పంచులు కొయ్యడ వెంకటేశం, కొలుపుల గంగాధర్, తేలు సుజాత, మల్లయ్య, గ్రామ నాయకులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిప్పారంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కుక్కునూరు పల్లి ,కొండపాక, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, తిప్పారం సర్పంచ్ ఆకుల భద్రప్ప సూచించారు. శనివారం కుక్కునూరు పల్లి మండలం తిప్పారం గ్రామంలో సర్పంచ్ ఆకుల భద్రప్ప ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం నిర్మల, ఐకేపీ సిబ్బంది, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పటిష్ట చర్యలు

● ఈ నెల 11వ తేదీ నుంచి గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాలి

● ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





నవంబర్ 7 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురయ్యే వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి తదితర సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో ఎల్ నీ నో ప్రభావం దాన్ని ఎదుర్కొనే అంశాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 11వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి వనరుల పరిరక్షణ, ప్రత్యామ్నాయ పంట విధానాలు తదితర అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతిని ధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ ఘనంగా జరగాలిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ సంతోషంగా జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులుబాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్

● నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్





నవంబర్ 07 కౌడిపల్లి ప్రజా జ్యోతి :-మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో భూగర్భ జలాల పరిరక్షణ, మురుగునీటి నిర్వహణతో పాటు గ్రామ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో 11 కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులలో భాగంగా నిర్మాణ ప్రాంతాలను గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ సందర్శించి పనుల పురోగతిని, నిర్మాణ నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడీ-+ =ూవీ + సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు పాటిస్తూ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పనులను నిర్ణీత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంతో మురుగునీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల మట్టం పెరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా అరికట్టడంతో పాటు దోమలు, కీటకాల వ్యాప్తిని నియంత్రించి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. కౌడిపల్లి గ్రామాన్ని పరిశుభ్రతకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అవసరమైన చోట సోక్‌పిట్ల నిర్మాణాలు చేపట్టి వర్షపు నీరు, మురుగునీటి సమర్థ నిర్వహణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నగేష్ కుమార్, కారోబార్ ఎల్లం, ఎడీ-+ =ూవీ + సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుక్కాపూర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటా

● దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి





తొగుట, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ భూ నిర్వాసితులకు అండగా ఉండి వారికి రావాల్సిన పరిహారాలు వచ్చే వరకు కృషి చేస్తానని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామస్థులతో కలిసి మాట్లాడిన ఆయన వారి అభ్యర్థనలను విన్న అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు సానుకూలంగా స్పందించి ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన గ్రామస్థులకు నష్టపరిహారం ఇవ్వడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపిందని, అన్ని గ్రామాలకు ఆరు లక్షల పరిహారం ఇచ్చి తుక్కాపూర్ గ్రామస్థులకు మాత్రం అయిదున్నర లక్షలు మాత్రమే ఇచ్చారని, గ్రామంలో 90 శాతం భూములు కోల్పోయి ఉపాధి లేక ఇబ్బందుకు ఎదుర్కొన్న సందర్భంలో అప్పటి ప్రభుత్వం భూములు కోల్పోయిన వారికి కనీసం పునరావాసం, పునరుపాది అవకాశాలు ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. రెవెన్యూ అధికారుల నోటీసులతో ఆందోళనలో ఉన్న భూ నిర్వాసితులకు ధైర్యం చెబుతూ, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను నిర్వాసితుల పక్షాన కోర్టుకు వెళితే ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకమని అసత్య ప్రచారం చేసి నిర్వాసితుల ఉద్యమాన్ని పక్కదారి పట్టించారని ఆరోపించారు. గతంలో తాము వేసిన కేసులతోనే గత నెల తొగుట గ్రామ భూనిర్వాసితులకు పునరావాస, పునరుపాది ప్యాకేజీ లు ఇవ్వాలని కోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, తుక్కాపూర్ గ్రామ భూ నిర్వాసితులకు కూడా పునరావాస పునరుపాది ప్యాకేజీ వచ్చే వరకు పోరాడుతానని, నిర్వాసితులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, గ్రామస్థుల కోసం తానే ముందుండి గ్రామస్థులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగే సమయంలో జరిగిన బ్లాస్టింగ్ తాకిడికి గ్రామంలోనీ చాలా వరకు ఇండ్లు దెబ్బ తిన్నాయని, తమకు ఇండ్లు మంజూరు చేయాలని కోరగా గతంలో తుక్కాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా చేసి ఇండ్లు సుమారు 100 కు పైగా ఇండ్లు మంజూరు చేశామని, అందులో కొంత మంది ఇండ్లు నిర్మించుకున్నా, మిగతావారు ఇంకా ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేక పోయారని, గ్రామానికి మళ్ళీ కొన్ని ఇండ్లు మంజూరు చేసి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే బాధ్యత తనదేనన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చిక్కుడు కళావతి స్వామి, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బర్రెంకల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మహిళ మృతి

● తొగుట ఎస్సై నవీన్

తొగుట, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో పురుగులమందు తాగి ఆత్మహత్య కు పాల్పడిన మహిళ వారం రోజులు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. జరిగిన సంఘటన పై తొగుట ఎస్సై నవీన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొగుట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన గుడ్డోజి సత్యాచారి కమ్మరి వృత్తి తో పాటు వ్యవసాయం. చేసుకొంటున్న తనకు సుమారు 22 సంవత్సరాల క్రితం జప్తి లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సింగోజి నరసింహులు పెద్ద కుమార్తె గుడ్డోజి కవిత (39), కు పెద్దల సమక్షంలో వివాహం జరిగినట్లు తెలిపాడు. వారికి 15 సంవత్సరాల కుమార్తె గుడ్డోజి గాయత్రి, 14 సంవత్సరాల కుమారుడు గుడ్డోజి రాశేకర్ లు ఉన్నారని, గుడ్డోజి కవిత 2004 సంవత్సరం నుండి చందాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ సంస్థలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తోందని, మృతురాలి భర్త వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడని, ఈ క్రమంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడం, కుటుంబ పోషణ భారం పెరగడంతో ఆర్థిక ఇబ్బందులకు గురైన కవిత, ఈ నెల ఒకటవ తేదీన మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర సమయంలో ఇంట్లో గుర్తుతెలియని పురుగుల మందు తాగి పడిపోయిందని, వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటి నుండి చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించినట్లు వైద్యులు ధృవీకరించినట్లు ఎస్సై తెలిపారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు

సిద్దిపేట జిల్లా జట్టు సన్నద్ధం

కొండపాక, నవంబర్ 7 (ప్రజా జ్యోతి): 36వ సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే సిద్దిపేట జిల్లా జట్టుకు దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ సందర్శించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా దేవి రవీందర్ మాట్లాడుతూ కబడ్డీ గ్రామీణ సంప్రదాయ క్రీడ అని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. కబడ్డీని ప్రోత్సహిస్తున్న బృందాన్ని అభినందించారు. నవంబర్ 12 నుంచి 14 వరకు వికారాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ప్రసాద్, కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి సత్యం, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చిన్న నర్సు, కరుణాకర్, క్లబ్ ప్రధాన కార్యదర్శి రోషిలి కిషన్, కోచ్ సంపత్, వార్డు సభ్యుడు కందుగుల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

దీపావళి పండుగను ఇందిరమ్మ ఇళ్లలో దీపాలు వెలిగించి జరుపుకోవాలి



పరిగి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షుడు గుండెపల్లి రామకృష్ణారెడ్డి, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పరిగి చందు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లలో దీపాలు వెలిగించి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని వారు కోరారు. తెలంగాణ ప్రజల ఆశాకిరణం, పేదల పెన్నిధి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి పండుగ ఒకే రోజు రావడం ఎంతో సంతోషకరమని గుండెపల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లక్షలాది పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పరిగి చందు తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఇందిరమ్మ ఇంట్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జ్ఞానమనే దీపాన్ని వెలిగించి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రేమ, ఐక్యతతో పండుగను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో పరిగి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని గుండెపల్లి రామకృష్ణారెడ్డి, పరిగి చందు సంయుక్తంగా తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు, మరిన్ని ఉన్నత పదవులు లభించాలని, ఆయన చేపడుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని ప్రజలందరికీ వారు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామసభలో వార్డు సభ్యుడి.. ఎంపీడీవోకు ఫిర్యాదు

న్యాయం చేయాలని ఎంపీడీవోకు వార్డు సభ్యుడు కటికే యాదిలాల్ వినతి



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 07 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా చోటుచేసుకున్న దాడి ఘటనపై బాధిత వార్డు సభ్యుడు కటికే యాదిలాల్ అధికారులను ఆశ్రయించారు. తనపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ.శనివారం చౌడాపూర్ మండల ఎంపీడీవో ఇన్‌చార్జి వెంకన్న గౌడ్ కు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ నెల 5వ తేదీ గురువారం స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా గతంలో మాజీ సర్పంచ్ హయాంలో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల విషయంపై కాంట్రాక్టర్ మనోహర్ రెడ్డి చర్చిస్తున్న సమయంలో వార్డు సభ్యుడు కటికే యాదిలాల్ వీడియో తీస్తున్నాడని,వీడియో ఎందుకు తీస్తున్నావంటూ సర్పంచ్ భర్త ఆయనపై దాడి చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

గ్రామసభ అనేది ప్రజా సమస్యలపై చర్చించేందుకు,గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను పారదర్శకంగా ప్రజల ముందు ఉంచేందుకు నిర్వహించే వేదిక.అలాంటి ప్రజాస్వామ్య వేదికపైనే ప్రజాప్రతినిధిపై దాడి జరగడం ఆందోళ నకరమని వార్డు సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధిగా గ్రామసభలో జరుగుతున్న విషయాలను తెలుసుకునే,ప్రశ్నించే హక్కు తనకు ఉందని,ఆ హక్కుకు భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పై అధికారులను కోరారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి బాధిత వార్డు సభ్యుడికి న్యాయం చేయాలని,గ్రామసభల్లో ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించాలని స్థానికంగా కోరుతున్నారు.

జాతీయ క్యాన్సర్ ఘనంగా అవగాహన దినోత్సవము

తాడి బోయిన రామస్వామి



శేరిలింగంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) : పది గంటల నుండి ఒంటి గంట వరకు క్యాన్సర్ వ్యాధి అవగాహన దినోత్సవాన్ని బీహెచ్ఈఎల్ ఎంఐజి లో గల ఇందిరాగాంధీ మహిళా భవనము నందు ఒమేగా పిఆర్ కె హాస్పటళ్ళ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం చాప క్రింద నీరులా రోజురోజుకూ విస్తరిస్తున్న క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించడం,వ్యాధిని గుర్తించటం,నివారణ, చికిత్స మొదలగునవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ స్వర్ణ కుమారి (రేడియేషన్ అంకాలజిస్టు,ఒమేగా పిఆర్ కె హాస్పిటల్స్, చందానగర్) ఈ సందర్భంగా మాట్లాడుతూ...పర్యావరణంలో వచ్చిన పెను మార్పులతో పాటు మారిన జీవనశైలితో క్యాన్సర్ వ్యాధి రోజురోజుకూ విస్తరిస్తుంది.దీనితో ఆర్థిక నష్టము, ప్రాణనష్టము కూడా జరుగుతున్నాయి. డబ్ల్యూహెచ్ఓ,ఐసిఎంఆర్ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం భారతదేశ వ్యాప్తంగా 15 నుండి 16 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయి. అలాగే ప్రతి సంవత్సరం 9 లక్షల మరణాలు సంభవిస్తున్నాయి. ప్రపంచంలో 50% కేసులు భారత,చైనా దేశాలలోనే ఉన్నాయి అని అన్నారు.నష్ట నివారణకై భారత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వారు 2014 నవంబరు 7వ తారీఖు నుండి క్యాన్సర్ వ్యాధిపై దృష్టి సారించి ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగిస్తున్నారు అని అన్నారు.మానవుని శరీరంలో తల వెంట్రుకల నుండి కాలి గోటి వరకు శరీరంలోని ఏ భాగానికైనా కాన్సర్ వ్యాధి రావచ్చు. క్యాన్సర్ వ్యాధి సుమారుగా 144 రకాలు. ధూమపానం, మద్యపానం,పొగాకు, పొగాకు ఉత్పత్తులైన గుట్కా వంటి వాటిని మానటం,ఎక్కువగా ఎండలో తికగకపోవడం,ఆరోగ్యకరమైన ఆహారము తీసుకోవడం (తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్, నట్స్, తృణధాన్యాలు తీసుకోవడం), జంక్ ఫుడ్స్, రెడ్ మటన్ మొదలగునవి తినటం మానాలి. నిత్య వ్యాయామం (నడక, ధ్యానం,ఆసనాలు) మొదలగునవి నిత్యము పాటించాలి. అధిక బరువు లేకుండా చూసుకోవడం, 35 సంవత్సరాలు పైబడిన వారు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను కనీసం సంవత్సరానికి ఒకసారైనా చేయించుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచే టీకాలను వైద్యుల సూచనలు, సలహాలను పాటించి వేయించుకోవాలి.సాధ్యమైనంత మేరకు ఆయిల్ ఫుడ్స్ మాని ఆరోగ్యాన్ని కాపాడుకుంటే క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వైద్యశాస్త్ర పరిశోధనలో వచ్చిన ప్రగతి వల్ల ప్రతి వ్యాధి నయం కావడానికి అవకాశాలు మెరుగుపడ్డాయి. అలాగే క్యాన్సర్ కు కూడా. క్యాన్సర్ వ్యాధిని తొలి పరీక్షలలోనే గుర్తించ గలిగితే సంపూర్ణముగా నయమయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని తెలిపారు. ఈ వ్యాధికి ప్రధానంగా మూడు చికిత్సా విధానాలు ఉన్నాయి.1. ఒకటి శస్త్ర చికిత్స. 2. కీమో థెరపీ.3. రేడియేషన్ థెరపీ. వ్యాధి రాకుండ ఉండటానికి కొన్ని టీకాలు కూడా వచ్చాయి.అవి హెచ్ పి వి టీకాలు, హెపటైటిస్ బీ, గార్డసిల్ మొదలగు టీకాలు వేయించుకొన్నచో వ్యాధి రాకుండ ఉంటుంది. హెచ్‌పివై టీకాలు 14-15 సంవత్సరముల మధ్య వయసులో ఉన్న బాలికలకు ప్రభుత్వ ఆసుపత్రులలో కేంద్ర ప్రభుత్వం ఉచితముగా వేస్తుంది అని తెలిపారు. వ్యాధి చికిత్సకన్నా నివారణ మిన్న కావున సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలంటే పైన తెలిపిన కొద్ది పాటి జాగ్రత్తలు పాటించితే మన ఆరోగ్యం మన చేతులలోనే ఉంటుంది అని తెలిపారు. డాక్టర్ కౌండిన్య వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు జ్యోతి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శేషిరేక, బి లక్ష్మీ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, వాణి సంభశివరావు, ఉమా శంకర్ హాస్పిటల్ సిబంది జాకీర్ హుస్సేన్, సందీప్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచితముగా మెమోగ్రఫీ పరీక్షలు నిర్వహించారు.



కంజర్ల విజయలక్ష్మి నోట ముఖ్యమంత్రి మాట..!

- మహిళా సంక్షేమ పథకాలు చారిత్రాత్మకమైనవి - తాండూరులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఒంటరి మహిళలు వితంతువు లకు నిత్యవసర సరుకుల పంపిణీ - ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన కంజర్ల విజయలక్ష్మి





తాండూరు నవంబర్ 7 ప్రజా జ్యోతి : తాండూర్ నియోజకవర్గంలో అడుగుపెట్టిన కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా పల్లె ప్రజలకు చేరువై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంజర్ల విజయలక్ష్మి పేద ప్రజలకు గర్భిణీ స్త్రీలకు తనదైన శైలిలో సహాయం అందిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉన్నట్టుండి ఒకరోజు ముందుగానే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆమె నోట ముఖ్యమంత్రి మాట రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎన్నో విధాలుగా అవమానాలు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న మహిళల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి దేశంలోనే ఆదర్శవంతంగ నిలిచారాని చెప్పారు. అదేవిదంగా అర్హులైన పేద కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించడం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలు మహిళలకు ఆర్థికంగా ఎంతగానో తోడ్పడు తున్నాయన్నారు. మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా ఎదిగి, సొంతంగా వ్యాపారాలు నిర్వహించే స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకునేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు.భర్తను కోల్పోయి, కుటుంబానికి దూరమై ఒంటరిగా జీవనం సాగిస్తున్న మహిళ కోసం రాష్ట్ర సర్కార్ చేస్తున్న కృషి వెలకట్టలేనిద న్నారు.మహిళలకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని విజయలక్ష్మి పేర్కొన్నారు.మహిళలకు ఆర్థిక భరోసాతో పాటు గౌరవప్రదమైన జీవితం గడిపే విధంగా అందరు సహకరించాలని పిలుపునిచ్చారు.

మహిళ కళ్లలో ఆనందం చూడటం కంటే మరొకటి లేదనేది మా ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. అనేకమంది ఆడపడుచులు వృద్ధులు ఒంటరి మహిళల సమక్షంలో తెలంగాణ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరుపుకోవడం కూడా ఓ మరపురాని ఘటమన్నారు.

నేడు జరుపుకునే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఒంటరి మహిళలకు కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకులు అందించడం మాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మహిళలకు అండగా నిలిచే ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ప్రకటించారు.

అనంతరం మహిళలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి తినిపించారు. అదేవిధంగా ముందస్తుగా తెలంగాణ ముఖ్యమంత్రికి ఫౌండేషన్ తరపున,అలాగే మహిళల తరపున జన్మదిన శుభాకాంక్షలు అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు,స్థానిక నాయకులు,మహిళలు, యువత పాల్గొన్నారు.

పేదల సంక్షేమం.. అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంత్రి పర్యటన

- విద్య, వైద్య రంగాలకు పెద్దపీట..

- ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల పాఠశాలలు

- ఇందిరమ్మ ఇళ్ల సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి..

- రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధిపై మంత్రి పొంగులేటి ప్రశంసలు..

- సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని స్పష్టీకరణ







నందిగామ, నవంబర్ 07(ప్రజాజ్యోతి) : పేద ప్రజలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు పూర్తిస్థాయిలో అనుకూలించకపోయినా పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సమీకృత పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సాయం : ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. లబ్ధిదారులకు అందించే ఆర్థిక సహాయాన్ని ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.

రైతుకు అండగా ప్రజా ప్రభుత్వం : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో వరి సాగు చేయవద్దన్న పరిస్థితులకు భిన్నంగా తమ ప్రభుత్వం వరి సాగును ప్రోత్సహిస్తోందని మంత్రి అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

భూముల సమస్యలకు భూధార్‌తో పరిష్కారం :

భూములకు ఆధార్ తరహాలో ప్రత్యేక గుర్తింపు కల్పించే ఉద్దేశంతో భూధార్ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పొంగులేటి పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ సంస్కరణలు చేపట్టి పేదలకు భూములపై హక్కులు కల్పించిందని, అనంతరం అధికారంలోకి వచ్చిన పాలకులు భూముల విషయంలో అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలకు మాయమాటలు చెప్పడం తమ ప్రభుత్వ విధానం కాదని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

బతుకమ్మ చీరల పంపిణీపై మంత్రి వ్యాఖ్యలు : బతుకమ్మ చీరల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ గత ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన చీరల నాణ్యతపై మహిళల నుంచి విమర్శలు వచ్చాయని మంత్రి వ్యాఖ్యా నించారు. తమ ప్రభుత్వం అందించిన చీరలను మహి ళలు సంతోషంగా ధరించా రని పేర్కొన్నారు. త్వరలోనే చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

ఎమ్మెల్యే శంకర్ పట్టుదలకు మంత్రి కితాబు :

షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పనితీరును మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా ప్రశంసించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక పనిని సంకల్పిస్తే అది పూర్తయ్యే వరకు ఎమ్మెల్యే పట్టువదలరని కొనియాడారు. ముఖ్యమంత్రి వద్దైనా, తన వద్దైనా నియోజకవర్గానికి అవసరమైన పనుల కోసం పట్టుబట్టి నిధులు, అనుమతులు సాధించుకునే నాయకుడని ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి విషయంలో ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయమని అన్నారు.

సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయం :

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంపై జేఏసీ నేతలు పినపాక ప్రభాకర్ అంబటి ప్రభాకర్ శేఖర్ రెడ్డి తదితరులు రాజకీయాలకు అతీతంగా మంత్రి దృష్టికి తీసుకురావడంతో.. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు అంశంపై మంత్రి కీలక ప్రకటన చేశారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయవద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి, తన దృష్టికి నేరుగా తీసుకువచ్చి కోరారని గుర్తుచేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరించి, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా డంపింగ్ యార్డు ఏర్పాటును నిలిపివేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థనను, ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నామని, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. మంత్రి చేసిన ఈ ప్రకటనతో సిద్ధాపూర్ డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న స్థానిక ప్రజలకు ఊరట లభించినట్లయింది. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన హామీకి మంత్రి ప్రకటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

- **పంట నష్ట పరిహారం కింద ఎకరాకు 25 వేలు చెల్లించాలి**
- **తాండూరు అభివృద్ధి కోసం సీఎం నిధులు కేటాయించాలి**
- **బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్ వి రెడ్డి**



తాండూరు నవంబర్ 7 ప్రజా జ్యోతి : ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు కురవక వేసిన పంటలు ఎండిపోయే దశకు చేరుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల మాజీ అధ్యక్షుడు ఎస్ వీరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం కింద ఏకరాకు రూ 25 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన కోసం జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గానికి రావడం రూ 9800 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం సంతోషకరమైన టువంటి విషయమైనప్పటికీ. కేవలం ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కు నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టి ఎంతో పేరుగాంచిన తాండూరు నియోజకవర్గం 19 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదనే అనుమానాలు వ్యక్తం చేశారు. తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కూడా కనీసం సగం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కోడంగల్ పర్యటనలో భాగంగా తాండూరు నియోజకవర్గం అభివృద్ధిని చేసేందుకు ప్రణాళిక చేయాలని కోరారు. తాండూరు పట్టణం నుండి వెళ్లే ప్రధాన రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారాయని ఇట్టి విషయంపై సీఎం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు.

తాండూరు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బుస్సా రాఘవేందర్ రెడ్డి



యాలాల నవంబర్ 7 ప్రజా జ్యోతి : దీపావళి పర్వదినని పురస్కరించుకొని తాండూరు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ బుస్సా రాఘవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పర్వదిన పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు అభివృద్ధి సంతోషాలను తీసుకురావాలని రాఘవేంద్ర రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ ఆరోగ్య ఐశ్వర్యాలతో వెల్లివిర్యాలని తెలిపారు. చెడుపై మంచి విజయాన్ని సాధించి దీపావళి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. తాండూరు నియోజకవర్గం ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందోత్సవాలతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సాయివిద్యనికేతన్ స్కూల్ విద్యార్థులు

నీరు, విద్యుత్ పొదుపుపై విద్యార్థుల అవగాహన ర్యాలీ



కోటపల్లి నవంబర్ 7(ప్రజా జ్యోతి) : కోటపల్లి మండలం పరిధిలోని సాయి విద్య నికేతన్ స్కూల్ యాజమాన్యం శనివారం రోజున విద్యార్థులందరితో కలిసి మండల కేంద్రంలో ర్యాలీగా బయలుదేరి వీధి వీధిన తిరుగుతూ చిట్టి చిట్టి అడుగులతో పరులేడుతూ నీరుకరెంట్ పొదుపు పై నినాదాలు చేస్తూ నీరు, విద్యుత్ భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని, వాటిని జాగ్రత్తగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు, అవసరం లేనప్పుడు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఆఫ్ చేయాలని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం

హోప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్



శేరిలింగంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) : చందానగర్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 209వ వారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం గంగారంలోని ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు,ఆటో డ్రైవర్లకు కడుపునిండా అన్నప్రసాదం వడ్డించారు. గత 209 వారాలుగా ఆగకుండా ప్రతి వారం అన్నప్రసాదం వితరణ చేస్తూ ఫౌండేషన్ రికార్డు సృష్టిస్తోంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు లికొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఎవరూ ఉండకూడదు,ఆకలి అన్నది ఎవరికీ ఉండకూడదనే సంకల్పంతో ఈ అన్నప్రసాద యాత్రను ప్రారంభించామని, భగవంతుని ఆశీస్సులతో 209 వారాలకు చేరుకుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,యువజన సంఘం,మహిళా సంఘాల సభ్యులు,హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

చల్మెడలో ఆకట్టుకున్న 'ఆవిర్భావ 26' వేడుకలు

- విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో మార్మోగిన కళాశాల ప్రాంగణం
- ఆకట్టుకున్న ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు

కరీంనగర్ రూరల్,నవంబర్ 07,(ప్రజాజ్యోతి): కరీంనగర్ బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ (మెడికల్ కళాశాల)లో శనివారం కళాశాల వార్షికోత్సవ వేడుకలను 'ఆవిర్భావ 26' పేరిట అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, ఆటపాటలు, ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు, అధ్యాపకులు,కళాశాల సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ వేడుకలు ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అపోలో హోమ్ హెల్త్ కేర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ ఆఫీసర్ డాక్టర్ మహేష్ జోషి, కళాశాల చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, డా.సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లోని సృజనాత్మకత, ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను వెలికితీసేలా ఉండాలని పేర్కొన్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతో



పాటు ఇతర రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవలందించే క్రమంలో మానవతా విలువలు, సేవాభావం, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.కళాశాల వార్షికోత్సవాలు విద్యార్థుల్లో దాగి ఉన్న వివిధ కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు,వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు చక్కటి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లోనూ ముందుండాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సంప్రదాయ నృత్యాలు,పాశ్చాత్య నృత్యాలు,పాటలు, సంగీత ప్రదర్శనలు, వివిధ కళారూపాలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.ఒక్కొక్క ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. విద్యార్థుల నృత్యాలు,కళా ప్రదర్శనలు,సమన్వయం,ఉత్సాహం అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థులు చప్పట్లతో ప్రోత్సహిస్తూ కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా కొనసాగించారు.వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల ప్రాంగణమంతా విద్యార్థుల కేరింతలు, సందడితో



నిండిపోయింది.చదువుల ఒత్తిడికి కొంత విరామం కల్పిస్తూ,విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని,ఐక్యతను పెంపొందించేలా ఈ వేడుకలు నిలిచాయి.వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో డా. ఆసిమ్ అలీ,డా. అనిత,డా.రామ కృష్ణ ప్రసాద్,వైద్యులు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వైభవానికి సప్తతి మణిహారం..

- శ్రీ వైష్ణవ సిద్ధాంత ప్రచారంలో చిన్న జీయర్ స్వామివారి విశిష్ట సేవలు!
- భగవద్రామానుజుల సమతా సందేశాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న మహనీయులు
- ముచ్చింతల్‌లో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ
- వేద సంప్రదాయ పరిరక్షణ.. సమాజ సేవ.. భక్తి తత్వ ప్రచారమే జీవిత లక్ష్యం

కోరుట్ల ,నవంబర్ 7 ప్రజాజ్యోతి భారతీయ ఆధ్యాత్మిక, సనాతన ధర్మ సంప్రదాయాలకు విశిష్ట సేవలందిస్తూ, శ్రీ వైష్ణవ సిద్ధాంత ప్రచారానికి తన జీవితాన్ని అంకితం చేసిన పరమ పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి 70వ (సప్తతి) తిరునక్షత్ర మహోత్సవం ఆధ్యాత్మిక లోకానికి ఒక విశేష పర్వదినం. భగవద్రామానుజాచార్యుల విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, దివ్యప్రబంధాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్న స్వామివారి ఆధ్యాత్మిక ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం.

గురుపరంపరలో వికసించిన ఆధ్యాత్మిక ప్రస్థానం

1956 నవంబర్ 3న జన్మించిన చిన్న జీయర్ స్వామివారు బాల్యం నుంచే ఆధ్యాత్మిక విద్యపై విశేష ఆసక్తిని కనబరిచారు. మహనీయులైన గురువుల వద్ద వేద, వేదాంత శాస్త్రాలను అభ్యసించి, శ్రీ వైష్ణవ గురుపరంపరలో సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు. తన ఆచార్యుల ఆశయాలను కొనసాగిస్తూ భగవద్రామానుజుల విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని దేశ విదేశాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. భక్తి, జ్ఞానం, శరణాగతి, భగవత్ కైంకర్యం అనే మూల సూత్రాలను ప్రజలకు తెలియజేస్తూ ఆధ్యాత్మిక చైతన్యానికి విశేష కృషి చేస్తున్నారు.

శ్రీ వైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు విశేష కృషి

వేదాధ్యయనం, దివ్యప్రబంధ పారాయణం, యజ్ఞయాగాదులు, ఆగమ సంప్రదాయాలు, దేవాలయ సంస్కృతి పరిరక్షణకు స్వామివారు విశేష ప్రాధాన్యతనిస్తున్నారు. యువతలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు విద్యా కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. 1982లో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌ను ప్రారంభించి విద్య, వైద్యం, సామాజిక సేవ, ఆధ్యాత్మిక ప్రచారం వంటి విభిన్న రంగాల్లో సేవా కార్యక్రమాలకు పునాదులు వేశారు. దేశ విదేశాల్లో భక్తులను, సేవకులను ఒకే ఆధ్యాత్మిక వేదికపైకి తీసుకువస్తూ సనాతన ధర్మ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారు.

ముచ్చింతల్‌లో సమతామూర్తి.. ప్రపంచానికి సమానత్వ సందేశం

చిన్న జీయర్ స్వామివారి ఆధ్యాత్మిక సంకల్పానికి ప్రతీకగా హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల్‌లో నెలకొల్పిన భగవద్రామానుజాచార్యుల 216 అడుగుల పంచలోహ విగ్రహం 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. 2022 ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మహత్తర ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. కేవలం ఒక భారీ విగ్రహంగానే కాకుండా, సమానత్వం, సామాజిక సమరసత, భక్తి, మానవతా విలువలకు ప్రతీకగా ఈ ప్రాంగణం రూపుదిద్దుకుంది. భగవద్రామానుజులు సమాజంలోని ప్రతి ఒక్కరికీ భగవంతుని సన్నిధిలో సమానమైన స్థానం ఉందని చాటిచెప్పిన మహనీయులు. వారి సందేశాన్ని నేటి తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ మహత్తర నిర్మాణం ఆవిష్కృతమైంది.

108 దివ్యదేశాల వైభవం.. భక్తులకు అపూర్వ దర్శనానుభూతి

స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో 108 దివ్యదేశాల నమూనా ఆలయాలను ఏర్పాటు చేయడం విశేషం. భగవద్రామానుజుల జీవిత చరిత్ర, బోధనలు, శ్రీ వైష్ణవ సంప్రదాయ విశిష్టత



లను వివరించే విద్యా ప్రదర్శనశాల, వేద గ్రంథాలయం, పరిశోధనా కేంద్రం తదితర ఏర్పాట్లు ఈ ప్రాంగణానికి మరింత విశిష్టతను చేకూర్చాయి. స్వర్ణ రామానుజుల దర్శనం, సమతా మూర్తికి నిర్వహించే ప్రత్యేక సేవలు భక్తులకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నాయి.

సప్తతి వేడుకలు.. ఆధ్యాత్మిక సేవలకు నూతన స్ఫూర్తి

ఏడు దశాబ్దాల జీవిత ప్రస్థానంలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, గురుభక్తిని, సేవా తత్పరతను సమన్వయం చేస్తూ లక్షలాది మందికి మార్గదర్శకులుగా నిలుస్తున్న చిన్న జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్రం భక్తులకు ఆనందోత్సాహాలను కలిగించే పవిత్ర సందర్భం. ఈ సప్తతి వేడుకల సందర్భంగా ఒక 6నెలల ముందునుంచే ఊరురా ,ప్రతి వాడవాడలా శ్రీ రామ కళశాలను తీసుకవెళ్ళి శ్రీ రామ హృదయం పేరుతో అనేక సత్సంగ్ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వారు స్థాపించిన వికాసతరంగిణి ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం ,రామాయణం లాంటి సామూహిక పారాయణాలు చేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధానార్చకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు ,సేనాపతి కృష్ణచంద్ర ఆచార్యుల ఆధ్వర్యంలో వికాసతరంగిణి మరియు శ్రీ వేణుగోపాల స్వామి భక్తబృందం సభ్యులైన నీలగిరి దివ్య , శైలజ ,నీరజ ,గండ్రాత్ రాధిక ,బోయినపల్లి మంజూష ,బీరెల్లి విజయలక్ష్మి ,పైడిపల్లి పుష్పలత ,యాచమనేని విజయలక్ష్మి పలువురు సభ్యులు ఇంటింట రామ కళశాలను తీసుకునివెళ్ళి సప్తతి వేడుకలు జరోపారు. ఈ సందర్భంగా జగదాచార్యుల ఆశీస్సులతో శ్రీ వైష్ణవ సంప్రదాయం మరింతగా విస్తరించాలని, వేద ధర్మ పరిరక్షణకు వారి సేవలు నిరంతరం కొనసాగాలని, సమాజంలో భక్తి, ధర్మం, సమానత్వం, మానవతా విలువలు పరిఢవిల్లాలని నిర్మల్ జిల్లాకు చెందిన వికాసతరంగిణి స్వామి వారి భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

వందేమాతరం గేయాలాపనతో మార్మోగిన ప్రగతి పాఠశాల

- 150 ఏళ్ల వందేమాతరం వేడుకల ముగింపు వారంలో సామూహిక గానం

రాయికల్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి)
వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల ముగింపు వారంలో భాగంగా శనివారం రాయికల్‌లోని ప్రగతి హైస్కూల్ ఐబీటీ



అకాడమీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బంకించంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. వందేమాతరం గేయం భారతీయుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించిందన్నారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో ఈ గేయం ప్రజల్లో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. విద్యార్థులు దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలుసుకోవడంతో పాటు దేశం పట్ల గౌరవం, బాధ్యత కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రేపే శానబండ లో భూముల రీ-సర్వే కు శ్రీకారం,

ఎండపల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి,
భూ రికార్డుల ఆధునీకరణ, భూముల హద్దులపై స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ–సర్వే కార్యక్రమం ఎండపల్లి మండలంలో కొనసాగుతోంది. నాలుగు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులకు



సర్వే ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సీసీఎల్ఏ హైదరాబాద్, జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ సోమవారం నుంచి శానబండ గ్రామంలో రీ–సర్వే పనులు ప్రారంభించనున్నట్లు మండల రెవెన్యూ అధికారులు వెల్లడించారు. సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి సరిహద్దుల గుర్తింపునకు సహకరించాలని సూచించారు. భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు, లింక్ డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు నకళ్లను సర్వే బృందానికి చూపించాలని కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టనున్న ఈ సర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు భూయజమానులు, సరిహద్దు రైతులు, మండల అధికారులు సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని ఒక ప్రకటనలో కోరారు,

తల్లి జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.50 వేల విలువైన ప్రొజెక్టర్ విరాళం

ముస్తాబాద్: నవంబర్ 7 (ప్రజా జ్యోతి):
విద్యార్థులకు మెరుగైన డిజిటల్ విద్యాబోధన అందించాలనే ఉద్దేశంతో గూడూరు గ్రామానికి చెందిన నాయిని నర్సింగరావు (అంజన్న) తన తల్లి వెంకటమ్మ జ్ఞాపకార్థం గూడూరు ప్రాథమిక పాఠశాలకు రూ.50 వేల విలువైన ప్రొజెక్టర్‌ను విరాళంగా



అందజేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ప్రొజెక్టర్‌ను ప్రారంభించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తూ ప్రొజెక్టర్‌ను అందించిన నాయిని నర్సింగ రావును పాఠశాల తరపున ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీటీ సునీత నర్సింగరావు, ఉపసర్పంచ్, టీ ప్రభాకర్ మండల విద్యాధికారి అంబటి రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఉపాధ్యాయురాలు స్వప్న, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి

ముస్తాబాద్: నవంబర్ 7 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలానికి చెందిన పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుట్ల మహేష్ రెడ్డి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని



ఆయనకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు కలకాలం ఉండాలని సంకల్పించుకుని తిరుమల యాత్రకు బయలుదేరారు.ఈ క్రమంలో తిరుమలకు చేరుకున్న అరుట్ల మహేష్ రెడ్డి అలిపిరి నుంచి కాలినడకన మెట్ల మార్గం గుండా ఏడుకొండలు ఎక్కుతూ తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో, నిండు నూరేళ్లు జీవించాలని, రాష్ట్ర ప్రజలకు మరింత కాలం సేవలందించే శక్తిని, ఆయురారోగ్యాలను స్వామివారు ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా తనవంతుగా భక్తితో పాదయాత్ర చేసి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మహేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండల స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర, స్వామివారి దర్శన కార్యక్రమంలో నామాపూర్ గ్రామ సర్పంచ్ మాదాసు అనిల్, కొండాపూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలి

- కాలువల పూడికతీత పనులను నాణ్యతతో పూర్తి చేయాలి
- అసంపూర్తి భవన నిర్మాణాలను త్వరితగతిన ముగించాలి
- కూలీల హాజరు పెంచడంతో పాటు పనుల అమలులో పారదర్శకత పాటించాలి

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 7, ప్రజాజ్యోతి:
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు గ్రామాల అభివృద్ధికి దోహదపడే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. వీబీజీ రామ్‌జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు. శనివారం ఓదెల మండలంలో పర్యటించిన కలెక్టర్ గోపరపల్లి, హరిపురం గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, కూలీల హాజరును తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి పథకం అమలు, కార్యాలయ నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లోని సాగునీటి కాలువల పూడికతీత పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత



గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కాలువల్లో పూడిక తొలగిస్తే నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగి సాగునీటి సరఫరా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాలను పథకం నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులకు ప్రతిరోజూ హాజరయ్యే కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న పనులపై కూలీలకు అవగాహన కల్పించి, ఎక్కువ మంది పనుల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. పనులు జరిగే ప్రాంతాల్లో తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కూలీల హాజరు, మస్టర్ రోల్స్ నమోదు, పనుల కొలతలు, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చేపట్టిన ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని, సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి

సుల్తానాబాద్, నవంబర్ 7:(ప్రజా జ్యోతి)
పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపీఎస్)లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో అందమైన రంగవల్లులు తీర్చిదిద్ది, దీపాలను వెలిగించి దీపావళి సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. విద్యార్థుల సందడితో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ హాజరై విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇటువంటి పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సురక్షితమైన దీపావళిని



జరుపుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ వేడుకల్లో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత ఉపాధ్యాయినులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

దీపం ఆకృతిలో విద్యార్థులు

ఆకట్టుకున్న పినాకిల ప్రైమరీ పాఠశాల కు విద్యార్థుల ప్రదర్శన....



ఎల్లారెడ్డిపేట నవంబర్ 7 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నినేడు జరగబోయే దీపావళి పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుమాల బైపాస్ రోడ్డులో గల పినాకిల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు దీపం ఆకృతినీ ప్రదర్శించారు. ఈ ఆకృతి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహమ్మద్ ఖైస్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాణినికేతన్ హైస్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు

ఇల్లంతకుంట నవంబర్ 7(ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు . పాఠశాల ఆవరణలో శనివారం రంగురంగుల ముగ్గులు, దీపకాంతులతో



శోభాయమానంగా మారింది. విద్యార్థులు దీపాలు వెలిగించి ఒకరి నొకరు అభినందించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, దీపావళి అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శబ్ద కాలుష్యం లేని పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు సుమంగళి, శోభ, మహాలక్ష్మి , లావణ్య, సునంద, మౌనిక, కల్యాణి, రేణుక, స్వాతి, శాంత, పద్మ, రేణుక, సునీత, ఉషా, శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు తిరుపతి లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎన్ఎం కోర్సు ప్రవేశాలకు
దరఖాస్తులు నవంబర్ 10లోగా సమర్పించాలి

- ప్రిన్సిపాల్ అనురాధ దేవి
- ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 17 ఏళ్లు నిండిన మహిళా అభ్యర్థులు అర్హులు
- నవంబర్ 16 నుంచి తరగతులు ప్రారంభం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం ప్రభుత్వ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) ట్రైనింగ్ స్కూల్ లో 2026--27 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం ఏఎన్ఎం శిక్షణ కోర్సులో ప్రవేశాల కోసం నవంబర్ 10 లోగా అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్ పి. అనురాధ దేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఏ గ్రూపు మహిళ అభ్యర్థులైనా, 17 సంవత్సరాలు నిండిన వారు ఈ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ www.chfw.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ రుసుము రూ. 200ను ఏదైనా జాతీయ బ్యాంకు ద్వారా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిమాండ్ డ్రాఫ్ట్‌ను హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా "కమిషనర్ అఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, తెలంగాణ, హైదరాబాద్ " పేరుతో తీసుకోవాలని పేర్కొన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవసరమైన ధృవపత్రాల ప్రతులతో పాటు నవంబర్ 10లోగా ప్రభుత్వ మహిళా బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్‌కు లేదా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు 8919393686, 8374706381 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


వ్యభిచార గృహంపై ఏహెచ్‌టీయూ,
షీ టీమ్స్ దాడి ముగ్గురు మహిళలకు విముక్తి

- ముగ్గురు నిందితుల గుర్తింపు ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం
- షీ టీమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మహిళలను వ్యభిచార వృత్తిలోకి దింపుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.శుక్రవారం రాత్రి ఖమ్మం మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం,ఏహెచ్‌టీయూ షీ టీమ్స్ బృందాలు సంయుక్తంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై దాడి నిర్వహించామని తెలిపారు.ఈ దాడిలో వ్యభిచార గృహంలో ఉన్న ముగ్గురు బాధిత మహిళలను పోలీసులు రక్షించడంతో ఈ అక్రమ కార్యకలాపాలతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించామన్నారు. వీరిలో నిర్వాహకులు, విటులు ఉన్నారన్నారు.దాడి సందర్భంగా ఐదు స్మార్ట్‌ఫోన్లు, ఒక కీప్యాడ్ ఫోన్ కలిపి మొత్తం ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మహిళల అక్రమ రవాణా,బలవంతపు వ్యభిచారం,మహిళలపై దోపిడీ వంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.మహిళల భద్రతకు భంగం కలిగించే ఎలాంటి అక్రమ కార్యకలాపాలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లుతెలిపారు. ఈ దాడిలో ఏహెచ్‌టీయూ, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్ నమోదులో
కృషి చేసిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియలో అంకితభావంతో పనిచేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులకు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులకు,బ్లాక్,మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు, కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయడంలో ప్రతి ఒక్క కార్యకర్త ఎంతో శ్రమించారని కొనియాడారు. గ్రామగ్రామాన తిరిగి, పట్టభద్రులను గుర్తించి, వారికి అవగాహన కల్పించి, ఓటర్ నమోదు చేయించడంలో కాంగ్రెస్ శ్రేణులు చూపిన చొరవ అభినందనీయమని అన్నారు.పట్టభద్రుల గొంతుకను శాసనమండలిలో బలంగా వినిపించడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విద్యావంతులైన యువత, ఉద్యోగులు,నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పార్టీ పక్షాన నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బెజవాడ లక్ష్మీనారాయణ కుటుంబానికి డాక్టర్ మట్టా పరామర్శ



సత్తుపల్లి నవంబర్07(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన డాక్టర్ మట్టా దయానంద్ వీరాభిమాని బెజవాడ మనోజ్ కుమార్ తండ్రి స్వర్గీయ బెజవాడ లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. శనివారం ఆయన దశదినకర్మ కావడం తో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్గీయ బెజవాడ లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, గ్రామ ఉపసర్పంచ్ బెజవాడ రాధా శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు, రామ గోవిందాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట రాజేష్,కొండపల్లి మహేష్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మధుబాబు యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం పరిధిలోని
కాంట్రాక్టు పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితా

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి రామారావు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ నోటిఫికేషన్ నెంబర్ 03/2026 ప్రకారం, నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్న వివిధ స్పెషలిస్ట్ పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందని,ఈ జాబితా ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://khammam.telangana.gov.in/ లో 07.11.2026 నుండి పరిశీలనకు అందుబాటులో ఉన్న పోస్టులు గైనకాలజిస్ట్, అనస్థీటిస్ట్, పీడియాట్రీషియన్, ఫిజీషియన్, జీడీఎంఓలు అభ్యంతరాల సమర్పణపై పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సంబంధిత ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, తగిన ఆధారాలతో రాతపూర్వకంగా తమ అభ్యంతరాల దరఖాస్తులను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయం, ఖమ్మం నందు సమర్పించవలెను.అభ్యంతరాలు సమర్పించుటకు గడువు: 09.11.2026 నుండి 10.11.2026 సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడతాయి. నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చిన అభ్యంతరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబడవని అన్నారు.

పెన్షన్, జీపీఎఫ్ పెండింగ్ సమస్యల
పరిష్కారానికి ఈ నెల 13న అదాలత్-కమ్- వర్క్‌షాప్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పెన్షనర్లు, ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అవకాశం
- సంబంధిత శాఖల అధికారులు, డీడీఓలు అవసరమైన రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెన్షన్, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ , అకౌంట్స్ పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13 శుక్రవారం కలెక్టరేట్ ఐడీఓసీ లో పెన్షన్-జీపీఎఫ్ అదాలత్- కమ్-వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు ప్రారంభ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్, జీపీఎఫ్ కేసుల పరిష్కారం, పెన్షనర్ల సమస్యల పరిశీలన, ఉద్యోగులకు పెన్షన్ ప్రతిపాదనలను సకాలంలో సమర్పించే విధానంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు.అదే విధంగా ఏసీ బిల్లులు, పెండింగ్ వోచర్లు,ట్రెజరీ తనిఖీ అభ్యంతరాలు,చెల్లించిన చెక్కులకు సంబంధించిన వివరాలు, జీపీఎఫ్ పెండింగ్ అంశాలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, శాఖాధిపతులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు, జిల్లా ట్రెజరీ అధికారులు, సబ్ ట్రెజరీ అధికారులు తమ సంబంధిత సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్ ఫైళ్లు,సర్వీస్ బుక్కులు,జీపీఎఫ్ తుది చెల్లింపు దరఖాస్తులు, సమర్పించాల్సిన వోచర్లు,పెండింగ్ ఏసీ బిల్లుల క్లియరెన్స్ వివరాలు, ట్రెజరీ తనిఖీ అభ్యంతరాలకు సంబంధించిన అనుసరణ నివేదికలు తదితర అవసరమైన రికార్డులన్నింటినీ వెంట తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.తద్వారా సాధ్యమైనంత వరకు సమస్యలను కార్యక్రమంలోనే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పెన్షనర్లకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు, జీపీఎఫ్ చందాదారులకు జీపీఎఫ్ ఆథరైజేషన్ లేఖలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని పెన్షనర్లకు,ఉద్యోగులకు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలని, స్థానిక పెన్షనర్ల సంఘాలకు సమాచారం అందించి,సమస్యలు ఉన్న పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులకు
మరో అవకాశం నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు గడువు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఏఎస్డీ జాబితాలో ఉన్న అర్హులైన ఓటర్లు మరోసారి ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించుకోవచ్చు
- పోలింగ్ కేంద్రాల నోటీసు బోర్డులపై ఏఎస్డీ జాబితాల ప్రదర్శన
- బీఎల్ఓలు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో అర్హులైన ఓటర్లకు ఫారాల పంపిణీ, ధృవీకరణ చేపట్టాలి
- ఓటు హక్కుకు అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు లేకుండా ఉండకూడదు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని,నవంబర్ 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కుకు అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు లేకుండా ఉండకూడదని,అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు మొత్తం 12,43,781 మంది ఓటర్లు ఉండగా, పరిశీలనలో గైర్హాజరైన ఆబ్సెంట్ , చిరునామా మారిన షిఫ్టెడ్ , మరణించిన డెడ్ ,నకిలీ ఓటర్లు డూప్లికేట్ కు సంబంధించి మొత్తం 1,57,854 మందితో కూడిన ఏఎస్డీ జాబితాను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ముసాయిదా ఓటరు జాబితాలో 10,85,927 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.భారత ఎన్నికల సంఘం తాజా సూచనల మేరకు ఏఎస్డీ జాబితాలో ఉన్న వారిలో అర్హులైన ఓటర్లు ఎవరైనా ఉంటే, వారు మరోసారి ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. నవంబర్ 21వ తేదీ వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని, గతంలో ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లు,ఏఎస్డీ జాబితాలో పొరపాటున చేరిన అర్హులైన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఏఎస్డీ ఆబ్సెంట్ , షిఫ్టెడ్ , డెత్ , డూప్లికేట్ జాబితాలో పేరు ఉన్నప్పటికీ ఓటరు అదే నివాసంలో కొనసాగుతున్నట్లయితే,ఎన్యుమరేషన్ ఫారంతో పాటు ూఅఅవఅఇబతీవ-దీ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.పూర్తిచేసిన ఫారాన్ని సంబంధిత ఓటరు లేదా సంబంధిత కుటుంబ సభ్యులు తిరిగి సమర్పించవచ్చని పేర్కొన్నారు.ఏఎస్డీ ఆబ్సెంట్ ,షిఫ్టెడ్ ,డెత్ ,డూప్లికేట్ జాబితాలో పేరు ఉండి, రాష్ట్ర పరిధిలోనే మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్న ఓటర్లు ప్రత్యేకంగా ఖీశీతీఎ-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.అలాంటి వారు తమ ఎన్యుమరేషన్ ఫారంతో పాటు ూఅఅవఅఇబతీవ-జ ను పూర్తి చేసి, కొత్త నివాసానికి సంబంధించిన చిరునామా ధృవీకరణ పత్రాన్ని కొత్త నివాస ప్రాంత పరిధిలోని సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారి కి సమర్పించాలని సూచించారు.అదేవిధంగా,ఏఎస్డీ జాబితాలో పేరు ఉండి, ఇప్పటికే ఖీశీతీఎ-6 ద్వారా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం నింపి సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ మార్గదర్శకాల ప్రకారం బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టి,అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.

కమలాపురంలో కార్డెన్ సెర్చ్..!

- గ్రామంలో పోలీసుల మెరుపు దాడి.. గాంజా, సైబర్ నేరాలపై ఉక్కుపాదం..!
- డీఎస్పీ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ తనిఖీలు...
- శాంతిభద్రతలే లక్ష్యం.. అసాంఘిక శక్తులకు హెచ్చరిక...
- ఇంటింటా తనిఖీ.. నేరస్తుల గుండెల్లో గుబులు..!
- యువత భవిష్యత్తు ముఖ్యం.. యువతకు పోలీసుల కౌన్సెలింగ్..







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. నవంబర్ 7, (ప్రజాజ్యోతి) : - శాంతిభద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా మణుగూరు మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శనివారం సబ్ డివిజన్ డీఎస్పీ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుంచే ఈ తనిఖీలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోకి అన్ని వైపుల నుంచి పోలీసులు చేరుకోవడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. గాంజా, సైబర్ క్రైమ్, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా ఈ సెర్చ్ చేపట్టారు. పోలీసు బృందాలు ఇంటింటా తిరిగి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో నేరాల్లో పాల్గొన్న వారి కదలికలపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. వాహనాలు, రికార్డులు, గుర్తింపు పత్రాలను కూడా పరిశీలించారు. గాంజా విక్రయాలు, వినియోగంపై గ్రామస్తుల నుంచి సమాచారం సేకరించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. యువత గాంజా, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని పోలీసులు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. గ్రామంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎస్సైలు నగేష్, రావుఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం నుంచి రంగాపురానికి రాత్రంతా మట్టి తరలింపు
- కొనసాగుతున్న తవ్వకాలు..?



కొత్తగూడెం కలెక్టరేట్ ,నవంబర్ 7,(ప్రజా జ్యోతి) పాల్వంచ మండలం నాగారం పాత క్రషర్ మిల్లు సమీపంలో రెండు రోజుల నుండి రాత్రి వేళలో జేసీబీలతో మట్టి తవ్వకాలు చేపట్టి లారీల ద్వారా రంగాపురానికి తరలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికీ ఈ పనులు కొనసాగుతున్నాయని పేర్కొంటున్నారు. తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వానికి చెల్లించాల్సిన తవ్వకాల రుసుము చెల్లిస్తున్నారా? అనే అంశాలపై స్పష్టత లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి, అనుమతులు ఉన్నప్పటికీ అర్ధరాత్రి వేళల్లోనే తవ్వకాలు ఎందుకు చేపడుతున్నారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. జేసీబీల శబ్దం, లారీల రాకపోకలు, దుమ్ముతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిబంధనల ఉల్లంఘన ఉంటే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

మా భూములకు
పట్టాలిచ్చే వరకు ఆందోళన చేస్తాం



చంద్రుగొండ, నవంబర్07(ప్రజాజ్యోతి) : సీలింగ్ భూములకు పట్టాలిచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని దామరచర్ల సీలింగ్ భూముల గిరిజన రైతులు స్పష్టం చేశారు. శనివారం చంద్రుగొండ తహసీల్ కార్యాలయం ఎదుట రెండో రోజు ఆందోళన కార్యక్రమంలో భాగంగా వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు మాట్లాడుతూ. 1990లో 42 మంది గిరిజన రైతులకు సీలింగ్ పట్టాలు ఇవ్వటం జరిగిందని, నాటి నుండి నేటి వరకు గిరిజనేతరుల కబ్జాలో ఉన్న భూములకు తమకు హక్కులు దక్కిలే చూడాలని, లోకాయుక్త సైతం ఆదేశాలు ఇవ్వటం జరిగిందని, రెవెన్యూ అధికారులు అలసత్వం వల్ల సమస్య జటిలంగా మారుతుందన్నారు. రెవెన్యూ అధికారులు సైతం పన్నెండు మంది గిరిజన రైతులకు సర్వే చేసి పట్టాలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు అధికారులు వెనుకనుడు వేయటం సరికాదన్నారు. ఇప్పటికైనా భేషజాలకు పోకుండా రెవెన్యూ అధికారులు వెంటనే మాభూముల సరిహద్దులు గుర్తించి, కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నం

వ్యక్తిని కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బంది
సిబ్బందికి నగదు రివార్డులు అందజేసిన సీపీ ఎన్. శ్వేత

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07, (ప్రజా జ్యోతి):
ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని బ్లూకోల్ట్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాపాయం నుంచి



కాపాడారు. కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారానికి చెందిన వ్యక్తి శుక్రవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన భార్య డయల్ 112కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు మొబైల్ లొకేషన్ ఆధారంగా చింతగట్టు రైల్వే ట్రాక్ వద్ద ఉన్న అతడిని గుర్తించారు. అక్కడికి చేరుకున్న బ్లూకోల్ట్ సిబ్బంది వీరాస్వామి, తరుణ్‌కుమార్ అప్రమత్తంగా వ్యవహరించి అతడి ప్రాణాలు కాపాడారు.సిబ్బంది సేవలను అభినందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత వారికి నగదు రివార్డులు అందజేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే పోలీసు సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అదనపు డీసీపీ రాయల ప్రభాకర్‌రావు, కేయూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనపై ఎంపీ రఘునందన్ రావు నిప్పులు

కుట్లు రాయి తీయని వాళ్లు.. ఏట్లో రాయి తీస్తారా?
సింగూర్ ప్రాజెక్టు 20 టీం సి నీళ్లు వృధా వదిలారు
డిలిమిటేషన్ ఐతే ఎన్ని పార్లమెంట్ సీట్లు ఉంటాయో జగ్గారెడ్డి తెలియదు..?
దేశ ప్రధాని గూర్చి మాటడుతారు
రాహుల్ గాంధీ ముమ్మాటికీ ప్రధాని కారు
జగ్గారెడ్డి ఎన్ని ఎంపీ సీట్లు వస్తాయో తెలియాదు
జగ్గారెడ్డి కలలు కంటున్నారు.. సంగారెడ్డికి నీళ్లు తెచ్చే సోయి లేదా?
18 ఎంపీ సీట్లు గెలుస్తామనడం హాస్యాస్పదం.. కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు
సంగారెడ్డి సదాశివ పేట ప్రజల నీళ్ల దాహం తీర్చండి
అవగాహన రహిత మాటలు జగ్గారెడ్డి మానుకోవాలి
సదాశివపేట జాబ్ మేళాలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్యలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:



కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ఆ పార్టీ నాయకుల రాజకీయ ప్రకటనలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ నాయకుల తీరుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "కుట్లు రాయి తీయని వాళ్లు.. ఏట్లో రాయి తీస్తారా?" అంటూ కాంగ్రెస్ నాయకుల హామీలను ప్రశ్నించారు. జగ్గారెడ్డి రాజకీయంగా ఎన్నో కలలు కంటున్నారని విమర్శించారు. పాలించే బర్రెకు సంగారెడ్డికి తాగునీళ్లు తీసుకురావాలనే సోయి లేదా? అని ప్రశ్నిన్నారు. గాంధీ భవన్ లో కూర్చొని అవగాహన లేకుండా జగ్గారెడ్డి మాటలు అమాకోవాలని సూచించారు.సింగూర్ ప్రాజెక్టు నుంచి 20 టి ఎం సి ల నీరు వృధ వదిలేస్తే సోయి లేని జగ్గారెడ్డి నేడు అర్థ రహిత మాటలు మాట్లాడు తున్నారని పేర్కొన్నారు.డిలిమిటె షన్ ఎంపీ సీట్లు ఎన్ని ఉంటాయో ఉంటాయో కూడా అతనికి తెలియదన్నారు. 18 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్ గాంధీ ప్రధాని చేస్తారాట. జగ్గారెడ్డి మాటలకు జనం నవ్వు కొంటున్నారన్నారు. నరేంద్ర మోదీ గూర్చి మాట్లాడే స్తాయి జగ్గారెడ్డి లేదని స్పష్టం చేశారు. అధికార ప్రభుత్వం లో అన్ని ఆగం ఆగం చేతలే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ కి జనం ఊసురు ముట్టక తప్పదన్నారు. నియోజకవర్గ ప్రజలసమస్యలు తీర్చటంలో జగ్గారెడ్డి పూర్తిగా విఫలం ఐ య్యారనిపేర్కొన్నారు. స్థానిక ప్రజల నిటి సమస్యపై తీర్చాలానే కనిసా సోయి లేని కాంగ్రెస్ నాయకత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ భవిష్యత్తుపై కూడా రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి తప్పదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 18 ఎంపీ స్థానాలు గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, కాంగ్రెస్‌ను అధికార పీఠం నుంచి దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. మెగా జాబ్ మేళా వేదికగా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన అంశంతో పాటు రాష్ట్ర రాజకీ యాలపై ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

విశ్వభారతి లా కాలేజీలో ఘనంగా దీపావళి వేడుకలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా ముత్తంగిలోని విశ్వభారతి లా కాలేజీ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



కళాశాల ప్రిన్సిపల్ భవాని మాట్లాడుతూ... దీపావళి పండుగ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, ఆ లక్ష్మీదేవి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

రిమ్స్ ఆసుపత్రిలో రూ 32 లక్షల విలువ చేసే వెంటిలే టర్ల చోరీ కేసు ఛేదించిన పో లీసులు

టెక్నీషియన్ల ముసుగులో వచ్చి వెంటిలేటర్ల చోరీ
అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ – నాలుగు వెంటిలేట రు స్వాధీనం
ముగ్గురిపై కేసు నమోదు ఇ ద్దరి అరెస్ట్
రూ.32 లక్షల విలువైన వెం టిలేటర్లతో పాటు ఇతర వై ద్య పరికరాలు రికవరీ
చోరీ చేసిన వైద్య పరికరాల ను కొనుగోలు చేసిన హైద రాబాద్‌కు చెందిన వ్యక్తి అ రెస్ట్
మహారాష్ట్ర, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ గతంలో చోరీ లకు పాల్పడిన నిందితులు
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):
ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి లో ఇటీవల వెంటి లెటర్లను చోరీ చేసినా



దొంగలను ఎట్ట కేలకు పోలీసులు పట్టుకు న్నారు.ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో రోగులకు అ త్యవసర చికిత్స అందించే వెంటిలేటర్లను చోరీ చేసిన అంతర్రాష్ట్ర ముఠాను పోలీ సులు అరెస్ట్ చేసి, చోరీకి గు రైన వెంటిలే టర్లతో పాటు ఇతర వైద్య పరికరాలను తిరిగి స్వాధీనం చేసుకున్న ట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ తెలిపారు. శనివా రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన పాత్రికే య సమావేశంలో కేసు వి వరాలను వెల్లడించారు. వి వరాల్లోకి వెళితే.. గత నెల 30వ తేదీన మహా రాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన సజ్జన్ బాసన్ మోతే, అభిజిత్ అ నే ఇద్దరు వ్యక్తులు టెక్నీషి యన్లుగా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోకి ప్రవేశించారు. రోగులకు చికిత్స అందిస్తు న్న సమయంలో వారి ప్రాణ హాని కలిగించే



విధానంగా ఆసుపత్రిలోని రెండో అంత స్తులో ఉన్న ఆర్ ఐ సి యు, ఎస్ ఎఐ ఆర్ ఐ వార్డులలో రోగులకు అత్యవసర చికి త్స అందించే నాలుగు పని చేసే మైండ్ రే బ్రాండ్ కు చెం దిన వెంటిలేటర్లను చోరీచేసి మహారాష్ట్రకు తరలించారు. అనంతరం చోరీ చేసినవైద్య పరికరాలను విక్రయించేం దుకు హైదరాబాద్ కు చెంది న మెడికల్ ఎక్విప్మెంట్ సే ల్స్ అండ్ సర్వీస్ వ్యాపారి కొండా రెడ్డిని సంప్ర దించారు. దొంగిలించిన వస్తువుల ని తెలిసి కూడా కొనుగోలు చేసేందుకు అంగీ కరించిన కొండల్ రెడ్డి, వాటిని కొనుగో లు చేయడానికి చంద్రాపూ ర్ కు వచ్చాడు. వైద్యపరిక రా లను కారులో పెట్టుకుని హైదరాబాద్‌కు వెళ్తుండగా, ఆదిలాబాద్ ఆర్టీవో కార్యా ల యం సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వ హిస్తున్నారు. పోలీసులను గమనించిన నిందితులు పా రిపోవడానికి ప్రయత్నించ గా, పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకు న్నారు.ఈ కార్యక్రమంలో ఆ దిలాబాద్ డీ ఎస్పీ ఎల్. జీ వన్ రెడ్డి, టూటౌన్ ఇన్స్పెక్ట ర్ కె. నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై అఖిల్, ఆర్ ఎస్ఐ గోపికృ ష్ణ, సిబ్బంది హెచ్ సి రమ ణ, క్రాంతి, త్రిశూల్, అఖిల్, నరేష్ తదితరుషలు పాల్గొ న్నారు.

చైనా సరిహద్దుల్లో 'గజరాజ్' గర్జన..


మొదటిపేజీ తరువాయి..

విజయవంతంగా ల్యాండింగ్ అయింది. ఈ రకమైన ఒక భారీ యుద్ధ విమానం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో సురక్షితంగా ల్యాండ్ కావడం ఇదే తొలిసారి. దీనితో భారత వైమానిక దళం సరికొత్త ప్రపంచ రికార్డు నమోదు చేసింది. సముద్రమట్టానికి దాదాపుగా 13,629 అడుగుల ఎత్తులో ఉన్న న్యోమా రన్‌వేపై జరిగిన ఈ చరిత్రాత్మక ల్యాండింగ్- భారీ సైనిక సామగ్రిని వేగంగా తరలించే భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ఎంతటి కఠినమైన భౌగోళిక వాతావరణ పరిస్థితుల్లో అయినా దేశ రక్షణ కోసం మన సైనిక, యుద్ధ విమానాలు సమర్థంగా పనిచేయగలవనే విషయం మరోసారి నిరూపితమైందని ఐఏఎఫ్ స్పష్టం చేసింది. విమానం అసాధారణ సామర్థ్యంతో పాటు సిబ్బంది నైపుణ్యం, సమష్టి పనితీరు, కఠోర శిక్షణ ఈ విజయానికి కారణమని పేర్కొంది. న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఐఎల్-76వీణ విమానం ల్యాండ్ అయిన విషయాన్ని భారత వైమానిక దళం అధికార ప్రతినిధి ప్రకటించారు. అత్యంత సంక్లిష్టమైన పర్వత వాతావరణం, విపరీతమైన గాలుల మధ్య పైలట్లు అత్యంత కచ్చితత్వంతో ఈ రికార్డు సాధించారని ఐఏఎఫ్ ప్రతినిధి కొనియాడారు. సాధారణంగా అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు విమానాల రాకపోకలకు సవాళ్లు విసురుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో కూడా భారీ మిలిటరీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ సురక్షితంగా ల్యాండ్ కావడం భారత సైనిక విమానయాన సామర్థ్యాన్ని చాటిచెప్పింది. తూర్పు లద్దాఖ్‌లోని న్యోమా ప్రాంతం చైనా వాస్తవాధీన రేఖకు అత్యంత సమీపంలో ఉంది. ఈ నేపథ్యంలోనే అక్కడి వైమానిక స్థావరానికి వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. 2020లో భారత్- చైనా మధ్య ఏర్పడిన సరిహద్దు ఉద్రిక్తతల అనంతరం ఉత్తర సరిహద్దు పొడవునా సైనిక మౌలిక వసతుల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీంట్లో భాగంగానే న్యోమా ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి పూనుకున్నారు. న్యోమా ఎయిర్‌ఫీల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు 2021లో రూ. 214 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది.

రవీంద్రనాథ్ టాగోర్‌కు ఘోర అవమానం..

మొదటిపేజీ తరువాయి..

ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఖుల్నా నగరంలో ప్రధానమంత్రి తారిఖ్ రెహమాన్ పర్యటన నేపథ్యంలో నగర సుందరీకరణలో భాగంగా ఖుల్నా సిటీ కార్పొరేషన్ ఈ కుడ్యచిత్రాలను ఏర్పాటు చేసింది. గోడపై టాగోర్‌తో పాటు ఫకీర్ లాలన్ షా, చిత్రకారుడు ఎస్.ఎం. సుల్తాన్, కాజీ నజ్రుల్ ఇస్లాం, ఖలేదా జియా, జియావుర్ రెహమాన్, మైఖేల్ మధుసూదన్ దత్తా వంటి ప్రముఖుల చిత్రాలను ఏర్పాటు చేశారు. అయితే వీటన్నింటిలో టాగోర్ చిత్రపటం మాత్రమే ధ్వంసం కావడం గమనార్హం. టాగోర్ చిత్రపటం పక్కన అతికించిన పోస్టర్లలో ఒకదానిపై ఆయన ముస్లింలకు, తూర్పు బెంగాల్‌కు వ్యతిరేకి అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయి. అలాగే బంగ్లాదేశ్‌లో భారతదేశాన్ని కీర్తించడానికి చోటు లేదనే సందేశాన్ని కూడా పొందుపరిచారు. ఈ పోస్టర్లపై స్థానిక సాంస్కృతిక కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టాగోర్ రచనలు స్వేచ్ఛా ఆలోచన, లౌకికవాదం, మానవ గౌరవానికి ప్రేరణగా నిలిచాయని గుర్తుచేస్తున్నారు. ఖుల్నా సదర్ పోలీస్ స్టేషన్ అధికారి



లోక్‌మాన్ హుస్సేన్ మాట్లాడుతూ ఘటనపై సమాచారం అందిన వెంటనే దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. సమీపంలోని దుకాణాలు మూసి ఉండటంతో నిందితులను గుర్తించడం కష్టంగా మారిందన్నారు. మరోవైపు ఖుల్నా సిటీ కార్పొరేషన్ నిర్వాహకుడు నజ్రుల్ ఇస్లాం మంజు ఈ ఘటనను ఖండించారు. ధ్వంసమైన టాగోర్ చిత్రపటాన్ని తిరిగి చిత్రిస్తామని, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు వెల్లడించారు. గత అక్టోబర్ 10న ఢాకాలో కూడా టాగోర్ కుడ్యచిత్రాన్ని నల్లటి సిరాతో వికృతం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించి నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. తాజాగా ఖుల్నాలోనూ ఇలాంటి ఘటన జరగడం బంగ్లాదేశ్‌లో సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై చర్చకు దారితీసింది. ఇదిలా ఉండగా, ఢాకాలో శ్రీమోయీ రీటా రాణి అనే హిందూ మహిళపై దాడి జరిగిందంటూ సామాజిక మాధ్యమాల్లో మరో వార్త ప్రచారంలోకి వచ్చింది. అయితే దీనిపై నవంబర్ 7న స్పందించిన ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు (ఢపో) మిర్‌పూర్ పరిధిలోని ఏడు పోలీస్ స్టేషన్లలోనూ ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు రాలేదని, కేసు నమోదు కాలేదని వెల్లడించారు. బాధితురాలి గుర్తింపు కూడా నిర్ధారించలేదని తెలిపారు. ప్రచారంలో ఉన్న ఫొటో, ఆరోపణల నిజానిజాలపై విచారణ కొనసాగుతోందన్నారు. మరోవైపు బంగ్లాదేశ్‌కు చెందిన ఫ్యాక్ట్‌చెక్ సంస్థ కల్బేలా ఆ ఘటనకు సంబంధించిన ప్రచారం అవాస్తవమని, ఉపయోగించిన ఫొటో ూ×తో రూపొందించిందని పేర్కొంది. మొత్తంగా టాగోర్ చిత్రపట ధ్వంసం ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగా, మరోవైపు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న నిర్ధారణ కాని ఆరోపణలపై కూడా పోలీసులు స్పష్టత ఇచ్చారు.

జాబితాలో పేరు లేకపోయినా మరో ఛాన్స్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చింది. ఈ నెల 21వ తేదీ వరకు ఫారాలు సమర్పించవచ్చని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్ల నమోదు తదితర అంశాలపై శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి జరిగిన ఈ సమీక్షలో గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపైనా చర్చించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన



ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాల్లో అర్హులైన ఓటర్లకు ఈ గడువు గురించి తెలియజేయాలని సూచించారు.గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు కనిపించని వారు తమ వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇలాంటి ఓటర్లను ఏఎస్డీ జాబితాలో చేర్చి పోలింగ్ కేంద్రాల వారీగా ప్రదర్శించాలని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఓటరు పేరును జాబితాలో చేర్చకపోవడానికి గల కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. దీనివల్ల ఓటర్లు తమ వివరాలను సరిచూసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్లకు సంబంధించిన వివరాలను ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోనూ పోలింగ్ కేంద్రాల వారీగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు ఈ సమాచారం సులభంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు ఈ వివరాలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.మరోవైపు ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌తో పాటు ఈసీఐనెట్ యాప్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. వాటిని పూర్తి చేసి నిర్దేశిత గడువులోగా సమర్పించవచ్చని తెలిపారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మాత్రం మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. దీంతో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు మరోసారి ఫారం సమర్పించే ఇబ్బంది ఉండదని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు ఫారాలు సమర్పించని వారికి ఈ నెల 21 వరకు ఉన్న అవకాశాన్ని తెలియజేయాలని ఆదేశించారు. కాబట్టి ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967